నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
సోమవారం | ఫిబ్రవరి 12, 2024 | www.navatelangana.com

దొంగ అరెస్టు



నవతెలంగాణ-గీసుగొండ

గొర్రెకుంటలో తాళం వేసి వున్న ఇంట్లో చోరి చేసి హైదరాబాద్‌లో అమ్మానని, వచ్చిన డబ్బులతో దొంగ తనం చేయడానికి ప్రత్యేకంగా కారు కొన్నాననిఖమ్మం జిల్లా పెనుబల్లి మండలానికి చెందిన తురుపతి ప్రసాద్ ఒప్పుకున్నట్టు ఎస్‌హెచ్‌ఓ బాబూలాల్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గొర్రెకుంట క్రాస్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా అదే సమయంలో ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలానికి చెందిన తురుపతి ప్రసాద్ మారుతి స్విఫ్ట్‌కార ను అపి విచారించగా గతంలో గొర్రెకుంట ప్రాంతంలో దొంగతనం చేసినట్టు ఒప్పుకోవడంతో అతని కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్టు ఎస్‌హెచ్‌ఓ బాబూలాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

బాల సంస్కార్‌తో విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపు



నవతెలంగాణ-పర్వతగిరి

బాల సంస్కార్‌తో విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందుతాయని రామకష్ణ సేవా సమితి అధ్యక్షులు చింతపట్ల సురేందర్ అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ రామకష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో బాల సంస్కార్ కార్యక్రమాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బాల సంస్కార్‌తో విద్యార్థులలో నైతిక విలువలు పెంపొందితాయని, చదువుతో పాటు క్రమశిక్షణను అలవర్చుకోవాలన్నారు.ప్రతి ఆదివారం ఉదయం 7గంటల నుండి 12 గంటల వరకు బాల సంస్కార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రోగ్రాం కోఆర్డినేటర్ జంగప్రసాద్ చెప్పారు. ఈ కార్యక్రమంలో బాగంగా లయన్స్ క్లబ్ ఆఫ్ పర్వతగిరి చిదురాల వేణుగోపాల్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామకష్ణ సేవా సమితి బాధ్యులు టీచర్ రమేష్, వివేక్, రణధీర్ చిదురాల సంధ్య, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

మేడిగడ్డకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి !

ఈ నెల 13న, మంత్రులు ఎమ్మెల్యేలతో కలిసి బ్యారేజీ పరిశీలన
40 బస్సులు సుమారు 1000 మంది పర్యటన
అసెంబ్లీలో ప్రకటించిన ముఖ్యమంత్రి
కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై దష్టి
ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్





నవతెలంగాణ-భూపాలపల్లి

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఈ నెల 13న మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం మేడిగడ్డ బ్యారేజీ పరిశీలనకు రానున్నారు. ఈ మేరకు సీఎం అసెంబ్లీలో ఎమ్మెల్యేలతో కలిసి మేడిగడ్డ బ్యారేజీ పరిశీలనకు వెళుతున్నట్లు ప్రకటించారు. దీంతో సీఎం, ఎమ్మెల్యేల పర్యటనల నేపథ్యంలో అధికారులు విస్తత ఏర్పాట్లు చేస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి, అక్రమాలపై కొత్త ప్రభుత్వం దష్టి పెట్టింది. అసెంబ్లీ ఎన్నికల సమయంలోనే అక్టోబర్ 21న మేడిగడ్డ బ్యారేజీ 20వ ఫిల్లర్ కుంగిపోయింది. నాణ్యత లోపంతోనే బ్యారేజీ కుంగిందని, తాము అధికారంలోకి రాగానే కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. స్వయంగా ఏఐసీసీ అగ్రనేత రాహుల్గాంధీ సైతం గత ఏడాది నవంబరు 2వ తేదీన బ్యారేజీ పరిశీలించారు. డిసెంబరు 7న కాంగ్రెస్ అధికా రంలోకి రాగానే కాళే శ్వరం ప్రాజెక్టుపై సీఎం రేవంత్ రెడ్డి దష్టిపెట్టారు. విజిలె న్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులకు కాళే శ్వరం ప్రాజెక్టు నిర్మా ణంలోని లోపాలతో పాటు బాధ్యులను గుర్తించాలని ఆదే శాలు జారీ చేశారు. దీంతో రంగంలోకి దిగిన విజిలెన్స్ అధికారుల బందం నెల రోజులు వివిధ ప్రాంతాల్లో తనిఖీలు, ఫైల్స్ స్వాధీనం, ఇంజనీర్ల విచారణ చేపట్టారు. ఈ నేపథ్యంలో మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణంలో భారీ అక్రమాలు జరిగినట్లుగా, నాణ్యత లోపంతో పాటు డిజైన్ లోపం ఉన్నట్లుగా గుర్తించారు.

గతంలోనే మంత్రుల పర్యటన..

మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోడంపై అప్పటి కేసీఆర్ ప్రభుత్వంలో బాధ్యులు ఎవరనేదానిపై కాంగ్రెస్ ప్రభుత్వం దష్టిపెట్టింది. మేడిగడ్డ బ్యారేజీలోని లోపాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. డిసెంబరు 11వ తేదీన భారీ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతత్వంలో జలసౌధలో నీటిపారుదశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. కాళేశ్వరం ప్రాజెక్టు రిపోర్టు మొత్తం తమకు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఆతరువాత డిసెం బరు 16వ తేదీన శాసన మండలిలో సీఎం రేవంత్ రెడ్డి మేడిగడ్డపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేయిస్తామని ప్రకటించారు. డిసెంబరు 17వ తేదీన నీటిపారుదలశాఖ అధికారులతో సీఎం రేవంత్రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టుపై సమీక్ష చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపైన, మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడానికి గల కారణాలపై అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వాని కి పూర్తి నివేదిక ఇవ్వాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. డిసెంబరు 18న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కాళేశ్వరం చీఫ్ ఇంజనీర్లు మురళీధర్, నల్లా వెంకటే శ్వర్లు, బి.నాగేంద్రతో పాటు ఎల్అండ్ టీ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ దేశాయ్ తదితరులతో మేడిగడ్డపై సమీక్ష నిర్వహించారు. కుంగిన మేడిగడ్డ బ్యారేజీని ఎల్అంటీటీ కంపెనీ పునరుద్ధరించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఒత్తిడి తెచ్చారు. ఆ తరువాత డిసెంబరు 9వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో మంత్రులు ఉత్తమ్ కుమారెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్,కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి బందం మేడిగడ్డ బ్యారేజీని సందర్శించి కుంగిన ప్రాంతాన్ని పరిశీలించింది. అలాగే కాళేశ్వరం ప్రాజెక్టులో భాగస్వామ్యమైన ఈఎన్సీలు మురళీధర్, నల్ల వెంకటేశ్వర్లుతో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇప్పించారు. మీడియాతో పాటు మంత్రుల బందం పర్యటనతో ప్రజల్లో మేడిగడ్డ బ్యారేజీ కుంగటంపై ఆసక్తి కలిగింది. అయితే తాజాగా స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి మేడిగడ్డ పర్యటనకు సిద్ధమవుతున్నారు. ఈ నెల 13న మంత్రులు ఎమ్మెల్యేలతో కలిసి మేడిగడ్డ బ్యారేజీని పరిశీలిస్తామని, అసెంబ్లీ నుంచే ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు సీఎం ప్రకటించారు.

మేడిగడ్డలో ఏర్పాట్లు....

మేడిగడ్డ ప్రాజెక్టు కు రేవంత్ రెడ్డి తో సహా రాష్ట్రంలోని శాసనసభ్యుల బందం 13వ న పర్యటిస్తోంది. ఒక ప్రధాన అంశం పై రాష్ట్ర ఉమ్మడి రాష్ట్ర చరిత్రలోనే ఈ పర్యటన ఒక సంచలనం రికార్డు. మేడిగడ్డ బ్యారేజీలో జరిగిన అవినీతి ప్రజల్లోకి పూర్తి స్థాయిలో తీసుకెళ్లేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. సీఎం, ఎమ్మెల్యేల పర్యటన నేపథ్యంలో మేడిగడ్డ వద్ద భారీ భద్రత ఏర్పాట్లకు జిల్లా కలెక్టర్ తో పాటు ఎస్పీ నుంచి పోలీసులకు ఆదేశాలుఅందాయి.. ఈ నేపథ్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బ్యారేజీ వద్ద అన్ని శాఖల ఆధ్వర్యంలో ఏర్పాట్లను ఆదివారం ప్రారంభించారు. శనివారం రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ ఈ ఎన్ సి పర్యటించిన పనులను పురమాయించారు. హైదరాబాద్ నుంచి రోడ్డు మార్గంగా మేడిగడ్డకు బస్సులలో వస్తుండడంతో రహదారిని మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆదివారం సాయంత్రం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్ని శాఖల అధికారులతో మేడిగడ్డ వద్ద చేయాల్సిన ఏర్పాట్లను పర్యవేక్షించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2004-2005 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక ఆదివారం మండల పరిధిలోని పర్వతగిరి జెడ్పీఎస్-ఎస్ హైస్కూల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 2004-05 విద్య సంవత్సరంలో పదవ తరగతి చదువుతున్న పూర్వ విద్యార్థులు అపూర్వ కలయికను నిర్వహించి వారి పాత జ్ఞాపకాలను నేడు గుర్తు చేసుకున్నారు. పాఠశాలలో విద్యను అభ్యసించిన రోజుల్లో గత స్మతులను నెమర వేసుకున్నారు. స్కూలుకు అవసరమున్న ఒక్క బ్యాటరీ, చార్జర్ స్కూలుకు వితరణ చేశారు.అనంతరం ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్య నేర్పిన ఉపాధ్యాయులు రామ్ బ్రహ్మచారి, పాక రమేష్, ఉషశ్రీ, సునీత, విద్యాసాగర్, సారంగపాణి, శేఖర్, భాస్కర్, అటెండర్లు కొమురయ్య, మల్లయ్య, రాజు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో మాజీ సర్పంచ్ మృతి

నవతెలంగాణ-దామెర

మండలంలోని ఒగ్లాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తుమ్మనపల్లి కిషోర్ (48)కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతూ ఆదివారం ఉదయం మృతి చెందాడు. కాగా కిషోర్ మృతదేహాన్ని పలువురు ప్రముఖులు, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి సందర్శించి నివాళ్లలు అర్పించారు. అతని కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-వేలేరు

వేలేరు మండల కేంద్రానికి చెందిన సూత్రపు రాజు (42) అప్పులబాధ భరించలేక ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యానుకు తాడుతో ఉరివేసుకొని మృతి చెందిన ఘటన శనివారం సాయంత్రం చోటు చేసుకుంది. ఎస్సై డి హరిత, మతిని బార్య స్వరూప తెలిపిన వివరాల ప్రకారం.. ఇటీవల ఇంటి నిర్మాణానికి చేసిన అప్పులు తీరక పోవడంతో రాజు ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎంజీఎంకు తరలించినట్టు చెప్పారు.


అప్పయ్యపల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా యువరాజు

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని అప్పయ్యపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా పెండెం యువరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా బొంతల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కమలాపురం రామారావు, కోశాధికారిగా బొంతల కుమారస్వామిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సహకారంతో పార్టీ పటిష్టతకు కషి చేస్తానని, గ్రామస్థాయి కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని యువరాజు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎం.వీరన్న పాల్గొన్నారు.

ప్రొఫెసర్ మురళీధర్షన్‌కు వరంగల్ ఎంపీగా అవకాశం కల్పించాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



వరంగల్ పార్లమెంట్ అభ్య ర్థిగా ప్రొఫెసర్ మురళీధర్షన్‌కు అవకాశం కల్పించాలని ప్రొఫెసర్ గాడ సమ్మయ్య, డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ ఫార్మసీ, ప్రొఫెసర్ ఎల్ పి,రాజు కుమార్ ఇతర అధ్యాపక బందం కాంగ్రెస్ పార్టీని కోరారు. ప్రొఫెసర్ మురళీధర్షన్ ఫార్మర్ డైరెక్టర్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫారెన్ ట్రేడ్ న్యూఢిల్లీ, ప్రొఫెసర్ మురళీధర్షన్ డబ్ల్యూటీవోలో పీహెచ్డీ పూర్తి చేసిన మొట్టమొదటి భారతీయుడు అని తెలిపారు.

అంతా కనుసైగల్లోనే..!

అడ్డగోలు తవ్వకాలు..
అక్రమంగా మొరం అమ్మకాలు
గుట్టలు తరుగుతున్నాయి...
కాసులు పండుతున్నాయి..
అనుమతి లేకుండానే తరలింపు..
సర్కార్ ఆదాయానికి భారీగా గండి



నవతెలంగాణ-నర్సంపేట

సహజ సిద్ధమైన గుట్టలు, బోళ్లు తరుగుతున్నాయి..అడ్డగోలు తవ్వకాలు..అక్రమంగా తరలింపుతో మట్టి మాఫీయాకు కాసులు పండుతున్నాయి.. ఎర్ర మట్టి, మొరం అవసరాలు పెరుగుతుండడంతో అధిక ధరలకు అమ్మకాలు చేసి సొమ్ము చేసుకొంటున్నారు. పలు ప్రాంతాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా విచ్చలవిడిగా తవ్వకాలు చేస్తుండగా మరో వైపు కొందరు అనుమతి తీసుకొని క్వాంటిటీకి మించి తవ్వకాలు జరిపి జేబులు నింపుకొంటున్నారు.. అక్రమ తవ్వకాలను నియంత్రించాల్సిన మైనింగ్, రెవెన్యూ శాఖ అధికారులు చేతివాటంతో చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి..దీనికి తోడు అక్రమ రవాణకు పోలీసులు పచ్చ జెండా ఊపుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అంతా వీరి కనుసైగల్లోనే ఈ అక్రమ మట్టి వ్యాపారం కొన్నాళ్లగా సాగుతుందని పలువురు బాహాటంగా చర్చించుకుంటున్నారు. మచ్చుకు వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని కన్నారావుపేట, పద్మాపురం, బుచ్చిరెడ్డిపల్లి, మేడపల్లి శివారులోని రామారావు తండా, నల్లబెల్లి గ్రామాల పరిధిలో కండ్ల ముందే కనుమరుగవుతున్న మట్టి గుట్టలే సాక్షాత్కరిస్తున్నాయి.. ఫలితంగా సర్కార్ ఆదాయానికి భారీగా గండి పడుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతుంది.

రాయల్టీ, సీనరేజ్ చార్జీల ఎగనామంతో ఆదాయానికి గండి..!

నలబెల్లి మండలంలోని పలు గ్రామాల్లో బాహాటంగా మట్టి తవ్వకాలు జరుపుతున్నా మైనింగ్ అధికారుల పట్టింపు కొరవడింది. అక్రమ తవ్వకాలు వెలుగు చూసినా అధికారుల తనిఖీలు లేకుండా పోయాయి.. అనుమతి లేకుండా తవ్వకాలు సాగుతున్నా కన్నెత్తి అయినా చూడకపోవడంతో మొరం తవ్వకాలకు అడ్డూ అదపు లేకుండా పోయింది. నల్లబెల్లి మండలంలోని పద్మాపురం గ్రామ పరిధిలోని సీలింగ్ భూమిలో అనుమతి లేకుండా కొందరు మట్టి తవ్వకాలు చేసి పట్టణ ప్రాంతాల్లో అమ్మకాలు చేస్తున్నారు. ఒక్కో టిప్పర్ లోడుకు రూ.10 వేలకు మించి అమ్మకాలు చేసి సొమ్ము చేసుకొంటున్నారు. నిబంధనల ప్రకారం మైనింగ్ శాఖ అనుమతి తీసుకొని టన్నుకు రూ.45లు చెల్లించి రాయల్టీ, సీనరేజ్ చార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. ఇక అనుమతి లేకుండా తవ్వకాలు చేస్తే మైనింగ్ యాక్టు 1957 1966 నిబంధనలు అనుసరించి చర్యలు తీసుకోవడంతో పాటు తవ్వకాలను కొలతలు చేసి జరిమానా విధించాలి. ఇందుకు తెలంగాణ ప్రభుత్వం 2022లో రాయల్టీ, సీనరేజ్ తదితర పన్నులను చెల్లించడానికి మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ నిబంధనలు తుంగలో తొక్కి తవ్వకాలను యథేచ్ఛగా సాగిస్తున్నారు. మేడపల్లి ఏజన్సీ గ్రామ సమీపంలోని రామారావు తండా వద్ద పట్టా భూమిలో కొనేండ్లగా తవ్వకాలు చేస్తున్నారు. ఇక్కడి భారీ గట్టలు కనుమరుగైయ్యాయి.ఇక్కడ తవ్విన ఎర్ర మట్టికి మంచి డిమాండ్ ఉండడంతో మొరానికి మించి ధరలకు అమ్మకాలు చేసి సొమ్ము చేసుకొంటున్నారు. ఈ అడ్డదారి వ్యాపారానికి అడ్డు వచ్చే పలు శాఖల అధికారులను మచ్చిక చేసుకొంటూ కొనసాగిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఈ తవ్వకాలను పరిశీలిస్తే కోట్లాదిగా అమ్మకాలు చేసినట్లు అంచనా వేయవచ్చు. ఇది అంతా అక్రమమే అయినా అధికారులు ఎందుకింతా ఉదాసీనతాగా వ్యవహరిస్తున్నారనే ప్రశ్నలు వెలువడుతున్నాయి. ఇప్పటికైనా అక్రమ తవ్వకాలను నియంత్రించడానికి తనిఖీలు ముమ్మరం చేయాల్సిన అవసరం ఉంది. క్వారీలలలో చేపట్టిన తవ్వకాలను కొలతలు వేసి జరిమానాలు విధించి కొల్లగొట్టిన రాయల్టీలను వసూళ్లు చేయాలనే డిమాండ్ వ్యక్తమౌతుంది.



రామారావు తండా సమీపంలో ఎర్ర మట్టి తవ్వకాలు

గురుకులాల్లో ఔట్ సోర్సింగ్ నియమాకాల్లో అక్రమాలపై విచారణ చేపట్టాలి

నవతెలంగాణ-నర్సంపేట

గురుకులాలలో ఔట్ సోర్సింగ్ నియామాకాల్లో ఏజన్సీల అవినీతిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. ఆదివారం విద్యార్థి సంఘాల సమావేశంలో ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలోని సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, మైనార్టీ గురుకుల పాఠశాలలో ఇతర ప్రభుత్వ సంస్థలు పని చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఔట్సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా ఖాళీల ఉద్యోగ నియమకాలు చేపట్టేందుకు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగాల నియమాకాల్లో వరంగల్ ఉమ్మడి జిల్లాలోని నిరుద్యోగుల నుండి లక్షలాదిగా వసూలు చేసి ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు భర్తీకి అన్ని దినపత్రికలో వచ్చినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం చాలా బాధాకరమన్నారు. ఇటీవల కాలంలో మహబూ



బాబాద్ మెడికల్ కాలేజీలో ఔట్సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా అర్హులైన నిరుద్యోగుల నుండి లక్షరాలదిగా ఉద్యోగ నియామకాలు చేశారని అన్నారు. జిల్లా కలెక్టర్‌లు స్పందించి ఏజెన్సీ నియామకాలపై దర్యాప్తు చేపట్టి అవినీతి అక్రమాలకు పాల్పడిన ఏజెన్సీలను గుర్తింపు రద్దుచేయాలని కోరారు. లేకపోతే ఆందోళనకు చేపట్టాల్సి వస్తుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు

నవతెలంగాణ-నర్సంపేట

గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటాలు చేపడుతామని వత్తి సంఘాల జిల్లా నిర్మాణ బాధ్యులు పంజాల రమేష్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బైరి తిరుపతి గౌడ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ద్వారకా పేట రోడ్‌లో గీత కార్మికుల మండవ వద్ద క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పంజాల రమేష్ బైరి తిరుపతి మాట్లాడుతూ దేశంలో గీత కార్మికులు ఎదుర్కొనే సమస్యల పరిష్కారం కోసం ప్రథమంగా పార్లమెంట్‌లో నాటి ఎంపీ ధర్మ బిక్షంగౌడ్ మాట్లాడి గీత కార్మికులకు అనేక హక్కులు కల్పించారని తెలిపారు. తెలంగాణ గీతకార్మిక సంఘం పోరాటస్ఫూర్తితో రానున్న రోజుల్లో గీత కార్మికులకు రూ.5,000 పింఛన్, ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, పక్కా గహాలు, ప్రమాదవశాత్తు తాడిచెట్టుపై నుండి పడిన కార్మికులకు అన్ని రకాల వైద్య సౌకర్యాలు కల్పించడం వంటి సమస్యలపై పోరాడుతామని తెలిపారు. గీత కార్మికులకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన



సంక్షేమ పథకాలలో ప్రాధన్యతనివ్వాలన్నాని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం పెద్దమనుషులు పాలకుర్తి కష్ణ, గాధగోని శంకర్, రవి, వెంకటేష్, సాంబయ్య, వత్తి సంఘాల జిల్లా నాయకులు గోవర్ధన్ మియాపురం పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం మరొకరికి ప్రాణదానం

నవతెలంగాణ-కాజీపేట



రక్తదానం చేయడం మరొకరికి ప్రాణదానం చేయడంతో సమానమని నిట్ వరంగల్ డైరెక్టర్ బిద్యధర్ సుబుధి అన్నారు. జాతీయ సాంకేతిక విద్యాలయం నిట్ వరంగల్‌లో జాతీయ సేవ పథకం ఎన్ఎస్ఎస్,పేట్రియాటిక్ క్లబ్ సహకారంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిట్ డైరెక్టర్ బిద్యధర్ సుబుధి హాజరై ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం మరొకరికి ప్రాణదానం చేయడంతో సమానమని, ప్రతి ఒక్కరు రక్తం దానం చేయాలన్నారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థులు చేస్తున్న సేవల అభినందనీయమని, శిబిరంలో సుమారు 400మంది విద్యార్థులు రక్తదానం చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బందం విద్యార్థులు పాల్గొన్నారు.

ఎఫ్ఎల్‌సి ప్రక్రియ పరిశీలన

నవతెలంగాణ కాశిబుగ్గ



ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని ఈవీఎం గోడౌన్ల వద్ద కొనసాగుతున్న ఈవీఎంల మొదటి దశ తనిఖీ ప్రక్రియను ఆదివారం పాండిచ్చేరి రాష్ట్ర ఎఫ్ఎల్‌సి నోడల్ అధికారి, జిల్లా పరిశీలకులు తిలైవెల్‌బి వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవీఎంల ఎఫ్ఎల్‌సి ప్రక్రియ గురించి ఆర్డీవోను, ఇతర అధికారులను తిలైవెల్‌బి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఎఫ్ఎల్‌సిని క్షుణ్ణంగా పరిశీలించాలని ఈసీఐఎల్ ఇంజనీర్లకు సూచించారు. ఎఫ్ ఎల్ సి ప్రక్రియను పగడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. కార్యక్రమంలో వరంగల్ ఆర్డిఓ వాసు చంద్ర ఎన్నికల పర్యవేక్షకులు రమేష్ నాయబ్ తహసిల్దార్లు హనీఫ్, రంజిత్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు అనిల్ కుమార్, రాజేష్, వసీం ఈసీఐఎల్ ఇంజనీర్లు, ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.



సమ్మె వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

నవతెలంగాణ-హన్మకొండ

ఈ నెల 16న జేఏసీ దేశవ్యాప్త సమ్మెలో భాగంగా ఆదివారం వరంగల్-1డిపో, వరంగల్-2డిపో ముందు కరపత్రాలు, వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ రీజియన్ కార్యదర్శి శ్రీనివాస్, వరంగల్-2 డిపో కార్యదర్శి రవీందర్, స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రీజియన్ ట్రెజరర్ ఎన్ శ్రీనివాసులు, వరంగల్-1డిపో కార్యదర్శి బి.యూ చారి, వరంగల్-2 డిపో కార్యదర్శి వై శ్రీనివాస్, హనుమకొండ డిపో కార్యదర్శి పి మహేందర్, డిపో కార్మికులు పాల్గొన్నారు.



హెూటల్ స్వాగత్ గ్రాండ్ ప్రారంభం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ ఎర్రగట్టు గుట్ట ప్రాంతంలో నూతనంగా నిర్మించిన స్వాగత్ గ్రాండ్ హెూటల్‌ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా హెూటల్ నిర్వాకులు పాడి గణపతిరెడ్డి మాట్లాడుతూ నగరంతో పాటు పోటీ పడుతూ అత్యద్భుతంగా అభివద్ధి చెందుతున్న ప్రాంతమైన ఎర్రగట్టుగుట్ట ప్రాంతంలో ఇక్కడి ప్రజలకు నగరంలో ఉన్న సౌకర్యాలను అందించడంతో పాటు కస్టమర్లకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో నూతనంగా స్వాగత్ గ్రాండ్ హెూటల్ ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జ్ నమిండ్ల శ్రీనివాస్, వీసం సురేందర్‌రెడ్డి, చల్లఅమరేందర్‌రెడ్డి, వంశీ, పాడివంశీ, రాంరెడ్డి, చంటి, వీసం మోహన్‌రెడ్డి, ఇలేష్ పాల్గొన్నారు.



క్రీడా సామగ్రిని అందజేత

నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండల కేంద్రంలో హుస్నాబాద్ నియోజకవర్గస్థాయి క్రికెట్ టోర్నమెంట్ హుస్నాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా ఇంద్రనగర్ టీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు అంబాల రాజ్ కుమార్ క్రీడాకారులకు తన సొంత ఖర్చులతో క్రికెట్ కిట్టు, టీ షర్ట్‌లతో పాటు ఎంట్రీ ఫీజు చెల్లించి క్రీడాకారులను ప్రోత్సహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలు ఆరోగ్యానికి ఎంతో ఉల్లాసాన్నిస్తాయని క్రీడాకారులు క్రికెట్ స్ఫూర్తిని చాటాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు అంబాల రమేష్ , మిట్టపల్లి స్వామి, తిరుపతి, శ్రీధర్, సాతూరి నరేష్, తాడూరి కుమారస్వామి, కదారి సురేందర్, రవి, సందీప్, యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట సర్కిల్ సీఐగా రంజిత్‌రావు

నవతెలంగాణ-శాయంపేట



శాయంపేట సర్కిల్ సీఐగా పి. రంజిత్‌రావు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న సీఐ మల్లేష్ హైదరాబాద్‌కు బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారంలో పని చేసిన సీఐ రంజిత్‌రావు బదిలీపై శాయంపేట సర్కిల్‌కు వచ్చారు. విధుల్లో చేరిన సీఐకి ఎస్ఐ దేవేందర్, సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.

మడికొండ సీఐగా ప్రతాప్

నవతెలంగాణ కాజీపేట



ఇటీవల వరంగల్ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరిగిన సీఐల బదిలీలో భాగంగా మడికొండ సీఐగా డి ప్రతాప్ మంగళవారం పోలీస్ స్టేషన్‌లో బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ సీఐగా పని చేసిన జి వేణు టాస్క్‌ఫోర్స్‌కు బదిలీ కాగా ఆయన స్థానంలో నిజామాబాద్ కమీషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న డి ప్రతాప్ బాధ్యతలు చేపట్టారు. ఆయనకు ఎస్సైలు రాజబాబు, దివ్య, పోలీసు సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

పిల్లల దొంగతనంపై వదంతులు నమ్మవద్దు

- కాజీపేట ఏసీపీ డేవిడ్ రాజ్

నవతెలంగాణ-వేలేరు

చిన్న పిల్లలను కిడ్నాప్ చేసే గ్యాంగులు తిరుగుతున్నాయి అని ఈ మధ్య సోషల్ మీడియాలో వస్తున్న వదంతులను నమ్మొద్దనికాజీపేట ఏసీపీ డేవిడ్ రాజ్, ఎస్సై హరిత తెలిపారు. సోషల్ మీడియాలో ఎవరైనా ఉద్దేశపూర్వకంగా పిల్లలకు చాక్లెట్లు, మత్తు పదార్థాలు ఇస్తూ కిడ్నాప్ చేస్తున్నారనే వార్త సోషల్ మీడియాలో వైరల్ చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రస్తుతం పిల్లల్ని కిడ్నాప్ చేసే గ్యాంగ్‌లు ఎలాంటివి లేవని, పిల్లల తల్లిదండ్రులు ఎలాంటి భయాందోళనకు గురి కావద్దన్నారు. ఒకవేళ ప్రజలు ఎవరైనా అపరిచిత వ్యక్తులను గుర్తించినచో వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

జాతరను అంగరంగ వైభవంగా నిర్వహిస్తాం

- జాతరలో100 సీసీ కెమెరాలు ఏర్పాటు
- అధికారులు అందుబాటులో ఉండాలి
- పనులు వేగవంతంగా పూర్తి చేయాలి
- నిర్లక్ష్యంగా వ్యవహిస్తే చర్యలు తప్పవు
- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి





నవతెలంగాణ-ఆత్మకూరు

అగ్రంపహాడ్ సమ్మక్క సారలమ్మ వన దేవతల జాతరను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని అగ్రంపహాడ్ సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే రోడ్లను ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి, పీఆర్ డీఈ లింగారెడ్డి, ఏఈ లతా, పరకాల ఏసీపీ కిషోర్ కుమార్, సీఐలు సంతోష్, రవిరాజ్ తో పాటు అన్ని శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం అధికారులకు పలు సూచనలు చేశారు. నాసిరకంగా నాణ్యత లోపంతో పని చేస్తే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం జాతర ప్రాంగణంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జాతర పనులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనుల్లో జాప్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. జాతరలో సందర్శకులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. జాతరతో పాటు జాతర ప్రాంగణం చుట్టు పరిసరాలలో చెత్తాచెదారం వ్యర్థాలు కనిపిస్తే సంబంధిత అధికారులే బాధ్యత వహించాలన్నారు. జాతర వారం రోజులు 24 గంటలు భారీ పోలీసు బందోబస్తుతో పాటు భక్తులకు అందుబాటులో 50 బస్సులు వరంగల్ నుంచి అగ్రంపహాడ్ జాతర వరకు నడుస్తాయన్నారు. ఎక్కడ ట్రాఫిక్ జామ్ కాకుండా పోలీస్ పెట్రోలింగ్ నిర్వహిస్తారు. అక్కంపేట అగ్రంపహడ్ గ్రామాల భక్తులు, ప్రజలు, నాయకులు ఎవరైనా కూడా వీఐపీ పాసులు తీసుకోకుండా సర్వదర్శనం గాని, ప్రత్యేక దర్శనంలో టికెట్ తీసుకుని దర్శనానికి వెళ్లాలన్నారు. మండలంలో గుడుంబా, గంజాయి అమ్మకాలపై దృష్టిపెట్టి నివారణ చర్యలు చేపట్టాలని పోలీసులకు సూచించారు. అన్ని శాఖల అధికారులు ఈనెల 16 నుండి జాతర పూర్తయి ఎంత వరకు ఇక్కడే ఉండి పనులను నిర్వహించాలని ఆదేశాలను జారీ చేశారు.జాతరకు వచ్చే ఆదాయంతో అభివద్ధి చేయాల గాని నిధులు దుర్వినియోగానికి పాల్పడితే వదిలిపెట్టే ప్రసక్తి లేదన్నారు. ఎండోమెంట్ అధికారుల తీరుపై ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో నాలుగు జాతరకు ఆదాయం వచ్చినా కూడా అభివద్ధి చేయకుండా దుర్వినియోగానికి పాల్పడ్డారని మండిపడ్డారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కమలాపురం రమేష్,మాజీ ఎంపీపీ బీరం సునంద సుధాకర్ రెడ్డి, ఆత్మకూరు మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు,మాజీ వైస్ ఎంపీపీ ముద్దం సాంబయ్య, జాతర మాజీ చైర్మన్ బొరిగం స్వామి, జాతర చైర్మన్ శ్రీనివాస్ , చౌళ్లపల్లి మాజీ సర్పంచ్ కంచ రవికుమార్, పరికరాల వాసు, పరకాల మండల పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్‌రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు కష్ణంరాజు, నియోజకవర్గ యూత్ వైస్ ప్రెసిడెంట్ మాదాసి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల పదోన్నతుల్లో సంక్షోభాన్ని నివారించాలి

టీఎస్ యూటీఎఫ్
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి



నవతెలంగాణ-హన్మకొండ

ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ నిర్వహించి, కోర్టు కేసుల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపి ఉపాధ్యాయుల పదోన్నతుల్లో ఉన్న సంక్షోభాన్ని నివారించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం హనుమకొండ దీన్ దయాల్ నగర్‌లోని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు తాటికాయల కుమార్ అధ్యక్షతన టీఎస్ యూటీఎఫ్ వరంగల్ జిల్లా కమిటీ విస్తత సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా చావ రవి హాజరై మాట్లాడారు. ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న మూడు కరువు భత్యాలు (డి.ఎ. లు) మంజూరు చేయాలని, ఉపాధ్యాయులు, ఉద్యోగులకు నష్టదాయకమైన సీపీఎస్ విధానాన్ని ప్రభుత్వం హామీ మేరకు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాలల్లో ఉపాధ్యాయుల నియామకం కోసం మెగా డీఎస్సీ నిర్వహణకు నోటిఫికేషన్ విడుదల చేయాలని, పాఠశాలల్లో పారిశధ్య నిర్వహణకు సిబ్బందిని నియ మించాలన్నారు. మండల కేంద్రంలోని ప్రస్తుతం ఉన్న ఉన్నత పాఠశాలలనే 'తెలంగాణ పబ్లిక్ స్కూల్స్'గా అభివద్ధి చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.సోమశేఖర్ మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరం ముగియబోతు న్నందున ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, గురుకులాల్లో కేర్ టేకర్‌లను నియమించాలని కోరారు. కేజీబీవీ, సమగ్ర శిక్ష ఉద్యోగులకు బేసిక్ పే ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశానికి ముందు టీఎస్ యూటీఎఫ్, జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. అమరులైన సంఘం నాయకులకు నివాళులు అర్పించారు. ఈ సమావేశంలో యూటీఎఫ్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సి.సుజన్ ప్రసాద్‌రావు, రాష్ట్ర కమిటీ సభ్యులు బద్దం వెంకట్‌రెడ్డి, హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఎం.సదాశివ రెడ్డి, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు మేకిరి దామోదర్, మర్రి అన్నాదేవి, కోశాధికారి ఎస్.ఎ.రవూఫ్, జిల్లా కార్యదర్శులు పాక శ్రీనివాస్, కె.రమేష్, ఎస్.శ్రీనివాస్, మైనారిటీ గురుకుల కన్వీనర్ మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



సీఏ చదివితే బంగారు భవిష్యత్తు

సీసీఏఐ వరంగల్ బ్రాంచ్ చైర్మన్ హరికష్ణ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

పట్టుబట్టి చదువుకుండా ప్రణాళికలతో చదువుతే భవిష్యత్తులో మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఐసీఏఐ వరంగల్ బ్రాంచ్ చైర్మన్ రాయబారపు హరికష్ణ తెలిపారు. ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ అఫ్ చార్టెడ్ అకౌంట్ ఆఫ్ ఇండియా కెరీర్ కౌన్సిల్ కార్యక్రమాన్ని శనివారం హనుమకొండ జిల్లాలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కెరీర్ కౌన్సిలర్లు సీఏ రాజేష్ బజాజ్, సీఏ రాజు కొయ్యాల పాల్గొని విద్యార్థులకు సీఏ విద్య పై అవగాహన కల్పించారు. పాఠశాలలో నేర్చుకునే విద్యతో పాటు శాస్త్ర సాంకేతిక నైపుణ్యాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. పోటీ ప్రపంచంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే చిన్నప్పటినుండి తమ కలలను సాకారం చేసుకునే దిశగా ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయుల సూచనలను పాటిస్తూ ఇతర సామాజిక అంశాలపై శ్రద్ధ కనబరచాలని తెలిపారు. ఆంగ్ల భాష పై మక్కువ పెంచుకొని భాష పై ఉన్న అపోహలను తొలగించుకొని సాధన చేస్తే మరింత పట్టు సాధించవచ్చని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్య రంగానికి 30శాతం నిధులు కేటాయించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్



నవతెలంగాణ-హన్మకొండ

తెలంగాణ రాష్ట్రంలో శనివారం అసెంబ్లీ సమావేశాల్లో విద్యారంగానికి ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని సుబేదారిలో అమరవీరుల స్తూపం వద్ద నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ మాట్లాడుతూ గతంలో కేసీఆర్ ప్రభుత్వం తక్కువ నిధులు కేటాయించి విద్యారంగాన్ని భ్రష్టు పట్టించిందని, ఇప్పుడు రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కేసీఆర్ ప్రభుత్వం మాదిరిగానే అతి తక్కువ నిధులు కేటాయించి విద్యారంగాన్ని పట్టించుకోవడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో విద్యార్థులు తీవ్రమైన సమస్యల్లో ఉన్నారన్నారు. విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయిస్తేనే రాష్ట్రంలో విద్యార్థుల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఇప్పటికైనా విద్యారంగంపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేకమైన దష్టి పెట్టి అధిక నిధులు కేటాయించాలని కోరారు. లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సాయి, రాజ్‌కుమార్, వెంకన్న ప్రదీప్, అభిరామ్, సందీప్, రాజకుమార్ పాల్గొన్నారు.

'ఆంజనేయులు'కు అరుదైన గౌరవం

నవతెలంగాణ-ఎల్కతుర్తి



యువ చైతన్య వెల్ఫేర్ సొసైటీ స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఉత్స వాలు, జాతీయ పుర స్కారాల మహెూ త్సవంలో భాగంగా ఆదివారం హను మకొండ జిల్లాలోని టీఎన్జీవోలో జరిగిన ముగింపు సన్మాన సభ నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి మండలం వల్భపూర్ గ్రామానికి చెందిన అంబాల ఆంజనేయులుకు అరుదైన గౌరవం దక్కింది. ఆంజనే యులును జాతీయస్థాయి కళారత్న తెలుగు వెలుగు కీర్తి సాహితీ పురస్కారానికి ఎంపిక చేసినట్లు నిర్వహణ కమిటీ చైర్మన్ డాక్టర్ బ్రహ్మశ్రీ, డాక్టరు వల్లబోజు మోహన్‌రావు , కోఆర్డినేటర్ బ్రహ్మసి పోలోజ్ రాజుకుమార్ చార్యులు తెలిపారు. అనంతరం శాలువాలతో సన్మానించి షీల్డ్ మెమొంటోని అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హనుమకొండ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, హన్మకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ మారపల్లి సుధీర్ కుమార్ హాజరై ఆంజనేయులును అభినందించారు.



బైక్ అదుపుతప్పి వ్యక్తి దుర్మరణం

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని చర్లపల్లి గ్రామానికి చెందిన గట్టు రాజు (45) ఇల్లంతకుంట మండలం సిరిసేడు గ్రామంలోని బంధువుల ఇంటికి వెళ్లి వస్తానని తన బైక్‌పై వెళ్లి సాయంత్రం తిరుగు ప్రయాణంలో బైకును అజాగ్రత్తగా అతివేగంతో నడుపుకుంటూ సిరిసేడు గ్రామ శివారులో అదుపుతప్పి కింద పడ్డాడు. దీంతో అతని తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి వెంటనే జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే అపస్మారక స్థితిలో ఉన్న అతడిని పరీక్షించిన వైద్యులు మతి చెందాడని తెలిపారు. తన తండ్రి మృతిపై కుమారుడు గట్టు భరత్ జమ్మికుంట పోలీసులకు ఫిర్యాదు చేశారు.

విద్యార్థులు లక్ష్యం వైపు దూసుకెళ్లాలి

ఆకలి నుంచే సాధించాలనే పట్టుదల పెరుగుతుంది
తల్లిదండ్రులు గర్వపడేలా ఎదుగాలి
ఎస్‌వీఎస్ స్ప్రింగ్ ఫైర్-24 ముగింపు కార్యక్రమంలో సినీ నటుడు రచ్చ రవి



నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

విద్యార్థులు లక్ష్యం వైపు దూసుకెళ్లాలని, ఆకలి నుంచే సాధించాలనే పట్టుదల పెరుగుతుందని ప్రముఖ సినీ నటుడు రచ్చ రవి అన్నారు. ఎస్‌వీఎస్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో రెండ్రోజులుగా నిర్వహిస్తున్న స్ప్రింగ్ ఫైర్ 2024 కార్యక్రమ ముగింపు సమావేశానికి రచ్చ రవి హాజరై మాట్లాడారు. తల్లిదండ్రులు, గ్రామస్తులు గర్వపడేలా ఎదుగాలి అని సూచించారు. అనంతరం సినిమా డైలాగ్స్, జబర్దస్త్ డైలాగ్స్ తో విద్యార్థులను అలరించారు. ఎవీఎస్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చెర్మన్ ఎర్రబెల్లి తిరుమల్‌రావు మాట్లాడతూ విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాలతో సాంకేతిక అంశాలపై అవగాహన, మానసిక ఉల్లాసం, నూతనోత్తేజం కలుగుతుందని తెలిపారు. తమ కళాశాల నిర్వహించిన మాక్ టెస్ట్ ద్వారా పరీక్షలపై అవగాహన పెరుగుతుందని వివరించారు. అనంతరం వివిధ అంశాలపై నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి నగదు బహుమతి జ్ఞాపికలను బహుకరించారు. స్ప్రింగ్ ఫైర్-24లో రెండవ రోజు ప్రధాన ఆకర్షణగా రంగోలి, ఫేస్ పెయింటింగ్, సాండ్ ఆర్ట్, ట్రెజర్ హంట్, టెక్నికల్ క్విజ్‌తో విద్యార్థులు అందరిని ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో ఇన్స్టిట్యూషన్స్ కో ఫౌండర్ డాక్టర్. సువర్ణ, సిల్క్ స్టోర్క్ ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ అనుప్, డాక్టర్ హర్షిని, ప్రతిమ హాస్పిటల్ సెక్రటరీ ప్రతీక్, ఈవీరావు, విద్యాసంస్థల డైరెక్టర్స్, ప్రిన్సిపల్స్, డీన్‌లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

3

జనగామ

సోమవారం | ఫిబ్రవరి 12, 2024 | www.navatelangana.com

పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటాలి : ఝాన్సీ రెడ్డి



నవతెలంగాణ-కొడకండ్ల

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరచిన అభ్యర్థిని అధిక మెజారిటీతో గెలిపించి నియోజకవర్గ ప్రజలు తమసత్తా చాటాలని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జ్ హనుమాన్ల ఝాన్సీ రెడ్డి కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో మండల ఇన్చార్జ్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి యశస్విని రెడ్డికి ఇచ్చిన 50,000 మెజార్టీని పార్లమెంట్ అభ్యర్థికి ఇచ్చి గెలిపించాలని పిలుపు నిచ్చారు.పాలకుర్తి నియోజకవర్గం కొడకండ్ల మండలాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు పార్టీలకతీతంగా ప్రజలు ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు రాజేష్ నాయక్, జిల్లా నాయకులు సోమ నరసయ్య, పట్టణాధ్యక్షుడు రవీందర్, మైనార్టీ నాయకులు అబ్దుల్లా, కాంగ్రెస్‌ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జీడికల్ దేవాలయంలో అమ్మ వారికి ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-లింగాలఘనపురం

వాసవిక్లబ్ ఆఫ్ లింగాలగణపురం, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా ఆదివారం మండలంలోని జీడికల్ గ్రామంలో శ్రీ వీరాచల జీడికంటి రామచంద్రస్వామి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రెసిడెంట్ దారం అశోక్, సెక్రటరీ మెతుకు అనంత రాములు, ట్రెజరర్ బెలిదే శ్రీధర్, వైస్ ప్రెసిడెంట్ గొడిశాల శివరామకృష్ణ, వాసవి క్లబ్ మెంబర్స్ గాదె రమేష్, దేవుని రమణ దంపతులు, కటకం మమత, బెలిదే రాములు తదితరులు పాల్గొన్నారు.



ఇంటర్ ప్రాక్టికల్స్‌కు 345 మంది హాజరు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

మూడవ విడత ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా ఆదివారం 355 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 10 మంది గైర్హాజరై 345 మంది విద్యార్థులు పరీక్ష రాసినట్లు ఇంటర్మీడియట్ జిల్లా అధికారి బైరు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఒకేషనల్ పరీక్షలకు 453 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 59 మంది గైరాజరయ్యారని, 394 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు ఆయన పేర్కొన్నారు. మధ్యాహ్నం జనరల్ విభాగంలో ముగ్గురు విద్యార్థులు గైర్హాజరు కాగా 196 మంది పరిచయం హాజరైనట్లు, ఒకేషనల్ విభాగంలో 326మంది విద్యార్థులకుగాను 31 మంది గైర్హజరై 295 మంది పరీక్ష రాసినట్లు ఆయన తెలిపారు. తనతో పాటు డీఈసీ సభ్యులు ఆంజనేయరాజు జఫర్గడ్ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్‌ని, జాఫర్‌ఘడ్ మోడల్ జూనియర్ కాలేజ్, టీఎస్ సోషల్ వెల్ఫేర్ కాలేజీ సందర్శించినట్లు పేర్కొన్నారు.

కష్టపడిన వారికే పదవులు ఇవ్వాలి

- కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు కొమురోజు సోమన్న

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

కాంగ్రెస్‌లో గత 40 సంవత్సరాలుగా పార్టీ కోసం తమ తమ స్థిరాస్తులు అమ్ముకొని పార్టీ ఉనికిని కాపాడుటకు కృషి చేసిన కార్యకర్తలు ఉన్నరని, నిజమైన కార్యకర్తలకు ప్రభుత్వంలో రాబోయే నామినేటెడ్ పదవులు మండల నుంచి రాష్ట్ర స్థాయి వరకు అమలు చేయాలని కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ కొమురోజు సోమన్న ఒక ప్రకటనలో కోరారు. ఇందుకోసం స్థానిక ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి, ముఖ్యమంత్రి వరకు నిజమైన కార్యకర్తలను గుర్తించి న్యాయం జరిగేలా చూడాలని వారు విజ్ఞప్తి చేశారు.

యోగ సూర్య నమస్కారాల రాష్ట్ర స్థాయి పోటీలు

- గోల్డ్ మెడల్ సాధించిన తండ్రి, కూతురు



నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని అలీంపూర్ గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు మంతపురి గణేష్, కూతురు హాసిని రథసప్తమి పురస్కరించుకుని వ్యాస మహర్షి యోగా సొసైటీ సిద్దిపేట ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సూర్య నమస్కారాల పోటీల్లో రాష్ట్ర వ్యాప్తంగా 400 మందికి పైగా పాల్గొనగా వారిలో మంతపురి గణేష్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించారు. 5వ తరగతి చదువుతున్న వారి కుమార్తె మంతపురి హాసిని 661 సూర్య నమస్కారాలతో మహిళా విభాగంలో రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతి సాధించి గోల్డ్ మెడల్‌తో పాటు 5000 రూపాయలు నగదును అందుకున్నారు. ఈ సందర్భంగా చిన్న వయసులోనే అద్భుత ప్రతిభ కనబరిచిన వారిని ఆలింపూర్ ఎంపీటీసీ మొహమ్మద్ మసూద్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జ్యోతి భాస్కర్, గ్రామస్తులు అభినందించారు.



ఘనంగా ఏల సుందర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-దేవరుప్పుల

బీఆర్ఎస్ మండల నాయకుడు, ప్రముఖ రియల్ఎస్టేట్ వ్యాపారవేత్త సామాజిక సేవకుడు ఏల సుందర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని సీతారాంపురం ప్రేమాసదన్ అనాథ వృద్ధ శరణాలయంలో ఆదివారం అనాథ వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. అనంతరం వృద్ధులకు నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా ఏల సుందర్ మాట్లాడుతూ అనాథ వృద్ధుల మధ్య జన్మదిన వేడుకలు నిర్వహించుకోవడం వారి ఆశీర్వాదం తీసుకోవడం చాలా సంతోషంగా ఉందని, అనాథకు సహాయం చేయడానికి ప్రతి ఒక్కరు బాధ్యతగా ముందుకు రావాలన్నారు. ఆశ్రమంలోని అనారోగ్యంతో ఉన్న వృద్ధులకు తన స్వంత మెడికల్ షాప్ నుండి ఉచితంగా ప్రతి నెల తన స్వంత ఖర్చులతో మందులు పంపిణీ చేస్తానని తెలుపగా వృద్ధులు కృతజ్ఞతలు తలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన సతీమణి ఏల మంజులత, మిత్రులు నీరటి కుమార్, ఉప్పుల సామ్రాట్, జోగు ప్రదీప్, ఆశ్రమ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి

- డీఆర్‌డీఓ డైరెక్టర్ నర్సింగరావు
- ముగిసిన చెకుముకి రాష్ట్ర స్థాయి పోటీలు





రాష్ట్ర స్థాయి పోటీల్లో విజేతలు...

నవతెలంగాణ-జనగామ

ఉన్నత లక్ష్యాలతో విద్యార్థులు ముందుకు సాగాలని డీఆర్‌డిఓ డైరెక్టర్ నర్సింగ రావు అన్నారు. గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న సైన్స్ సంబరాలు ఆదివారంతో ఘనంగాముగిసాయి.జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జనగామ జిల్లా కేంద్రంలోని ఏకశిలా విద్యా కళాశాలలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్స్ సంబరాల ముగింపు సమావేశం జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన నర్సింగరావు మాట్లాడుతూ ఎక్కడ చదివాము... ఏ మీడియంలో చదివాము... అనేది వదిలేసి ఒక లక్ష్యం పెట్టుకుని చదవడం ద్వారా ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చునని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో చదువుకున్న తెలుగు మీడియం ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న నేను చదవాలి అనే కసితో...నేర్చుకోవాలనే తపన తపనతో ఆంగ్లంలో ఇబ్బంది పడ్డా కూడా డీఆర్‌డిఓలో తాను అంచెలంచెలుగా ఎదుగుతూ డైరెక్టర్ స్థాయికి చేరుకున్నానని చెప్పారు. విద్యార్థులు మీరంతా సైన్స్‌లో పట్టుసాధించాలని, తెలియని విషయాలను తెలుసుకోవాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా అనేక కొత్త విషయాలు తెలుసుకోగలుగుతామని తెలిపారు.

మూడు రోజులుగా నిర్వహించిన సైన్స్ సంబరాల్లో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన పరీక్షల్లో విజేత విద్యార్థులను ప్రకటించారు. ప్రభుత్వ ఆంగ్ల మాధ్యమంలో ప్రథమ సిద్దిపేట, ద్వితీయ సూర్యాపేట, తృతీయ ఆదిలాబాద్, తెలుగు మాధ్యమంలో ప్రథమ నాగర్‌కర్నూల్, ద్వితీయ వనపర్తి, తృతీయ రంగారెడ్డి, ప్రైవేట్ ఆంగ్ల మాధ్యమం ప్రథమ హనుమకొండ, ద్వితీయ కరీంనగర్, తృతీయ జయశంకర్ భూపాలపల్లి, సూర్యాపేట జిల్లాలు విజేతలుగా నిలిచారు. విజేతలతో పాటు పాల్గొన్న అన్ని జిల్లాల విద్యార్థులకు జనవిజ్ఞాన వేదిక ప్రచురణలు బ్యాగ్, బహుమతులు అందించారు. రాష్ట్రంలోని 32 జిల్లాలనుండి హాజరైన 300 మంది విద్యార్థులు, గైడ్ టీచర్స్, తల్లితండ్రులు పోటీల నిర్వహణ పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జనగామ జిల్లాలో చెక్కు సైన్ సంబరాలు నిర్వహించిన జెవివి జిల్లా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మర్రెడ్డి, రవీందర్, జిల్లా బాధ్యులు శ్రీనివాస రావు, చంద్రశేఖర్ రావులు మాట్లాడుతూ రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన విద్యార్థులకు, గైడ్ టీచర్లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ సైంటిస్ట్ శారదా, జెవివి రాష్ట్ర బాధ్యులు ప్రొఫెసర్ రామచంద్రయ్య, చెలిమేల రాజేశ్వర్, ఎంఎస్ఓ రాజేందర్, జెవివి బాధ్యులు కృష్ణ, బాలురాజ్, శోభన్‌రెడ్డి, శ్రీనివాస చారి, ఉమాదేవి, కిరణ్, గోపాల కృష్ణ, శ్రీహరి, సత్తయ్య ఆకుల జ్యోతి, ధర్మభిక్షం తదితరులు పాల్గొన్నారు.



గ్రామీణ బంద్ గోడ పత్రికలు ఆవిష్కరణ

నవతెలంగాణ-బయ్యారం

ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె-గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం మండలంలోని గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో కార్మిక సంఘాల జాయింట్ సమావేశం, పోస్టర్ ఆవిష్కరణ ఐఎఫ్‌టియు బయ్యారం ఏరియా కార్యదర్శి మాధంశెట్టి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎస్.కె మదార్, జిల్లా కార్యదర్శి బిళ్ళకంటి సూర్యనారాయణ, సీఐటీయూ మండల కన్వీనర్ వల్లాల వెంకన్న, ఎఐటియుసీ జిల్లా ఉపాధ్యక్షులు సారిక శ్రీను, ఐఎఫ్టియు జిల్లా నాయకులు గండెల పూనేష్ పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం పూర్తిగా కార్పొరేట్ శక్తులకు, బడా పారిశ్రామిక వేత్తలకు అనుకూలంగా వ్యవహరిస్తూ కార్మికవర్గ హక్కులను కాల రాస్తుందన్నారు. లాభాలలో నడుస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను, సహజ వనరులను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల పరం చేస్తుందన్నారు. వ్యూహాత్మక అమ్మకాల పేరుతో ప్రభుత్వ రంగ సంస్థల్లో వంద శాతం వాటాలు తెగనమ్ముతున్నదని,నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ పాలసీ ద్వారా మౌలిక వసతులను లీజు పేరుతో ప్రైవేటీకరిస్తుందన్నారు.అంతే కాకుండా కార్మికులు, మధ్యతరగతి ప్రజలల్లో అత్యధికులు పాలసిదార్లుగా వున్న ఎల్ఐసి వాటాలను సైతం అమ్మేందుకు ప్రభుత్వం తెగబడిందన్నారు.ఎన్నో కార్మిక పోరాటాల ఫలితంగా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా చేసి కార్మికులకు తీవ్రమైన ద్రోహం చేసిందన్నారు. ఈ పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలు, మతతత్వ ధోరణులకు నిరసనగా ఫిబ్రవరి 16న జరుగుతున్న దేశవ్యాప్త కార్మిక సమ్మె-గ్రామీణ భారత్ బంద్‌లో కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు లక్షలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు జక్కుల యాకయ్య, మోహన్, వీరమల్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపన

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని మేచరాజుపల్లి గ్రామ శివారు పడమటి గడ్డ తండాలో ఘనంగా బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపన చేసినట్లు ఆగ్రామ శివారు పడమటిగడ్డ తండా బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షుడు జయరాం నాయక్ భాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పీఠాధిపతి విజయ భాస్కర్ రెడ్డి, వేద పండితులచే ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజల సహకారంతో దాతల సహాయంతో నిర్వహిస్తున్నామని, గ్రామ ప్రజలు ఇంటి ఆడబిడ్డలు హాజరై పూజలో పాల్గొన్నారని తెలిపారు. గ్రామంలో నూతనంగా ఆంజనేయ విగ్రహాన్ని, బొడ్రాయి ప్రతిష్టాపన నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతిష్టాపన కమిటీ గౌరవ అధ్యక్షులు గుగులోతు యాకుబు నాయక్, అధ్యక్షులు జయరాం నాయక్, ఉపాధ్యక్షులు గుగులోతు హచ్చునాయక్, ప్రధాన కార్యదర్శి గుగులోతు భాస్కర్ నాయక్, కమిటీ సభ్యులు నరసింహ, వెంకన్న, నాను రేవంత్ చంద్రశేఖర్, శ్రీను, రవికుమార్ గణేష్, పుల్యానాయక్ రందన్, బిచ్చ, మంగు, రవి, మంక్యా, తండ పెద్ద మనుషులు పాల్గొన్నారు.

గిరిజనుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత

- సేవాలాల్ మహారాజ్ అందరికీ ఆదర్శం
- కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి





నవతెలంగాణ-పాలకుర్తి

సేవాలాల్ పోరాట స్పూర్తితో గిరిజనుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తూ కృత నిశ్చయంతో ముందుకు సాగుతుందని కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని చీమలబావితండాలో గిరిజనుల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో ఝాన్సీరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత పాలకులు సేవాలాల్ జయంతి వేడుకల పేరుతో గిరిజనులను మోసం చేశారన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనుల అభ్యున్నతి కోసం కట్టుబడి ఉందని తెలిపారు. తండాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని వివరించారు. అర్హులైన గిరిజనులందరికి ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను అందిస్తామన్నారు. ఈనెల 15న జరిగే సేవాలాల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని సూచించారు. సంత్‌సేవాలాల్ మహారాజ్ అందరికీ ఆదర్శమని, సేవాలాల్ స్పూర్తితో రాష్ట్రంలో పాలన కొనసాగుతుందన్నారు. అంతకు ముందు గిరిజనులు డప్పు చప్పులతో ఝాన్సీ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. గిరిజన మహిళలతో కలిసి ఝాన్సీ రెడ్డి నృత్యం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, కాంగ్రెస్ ఇండియన్ ఓవర్సీస్ తెలంగాణ చాప్టర్ సెక్రెటరీ బొబ్బల రమణ రెడ్డి, పాలకుర్తి సొసైటీ మాజీ చైర్మన్ అడ్డూరి రవీందర్ రావు, మాజీ ఎంపీపీలు గడ్డం యాకసోమయ్య, కారుపోతుల శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, జలగం కుమార్, భాస్కర్, కిషన్ నాయక్, జరుపుల బికోజి తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని మేచరాజుపల్లి గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో 2004-05 బ్యాచ్ పూర్వ విద్యార్థల సమ్మేళనం నిర్వహించినట్లు ఆ బ్యాచ్ విద్యార్థులు గుముషావలి నరేందర్ సింగ్, భరత్ కుమార్, కల్పన, రజిత, కవిత తెలిపారు. ఆదివారం ఆ గ్రామ ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో వారు మాట్లాడుతూ చిన్ననాడు ఈ పాఠశాలలో చదువుకున్న విషయాలను, గురువులు బోధించిన పాఠాలను నెమరు వేసుకుంటూ గడిచిన కాలం గుర్తు చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు ఎప్పటికీ రుణపడి ఉంటామన్నారు. ఈ పాఠశాల అభివృద్ధికి మావంతు సహకారం అందిస్తామని తెలిపారు. గురువులు లోకేశ్వర రావు వెంకటరమణ, సంతోష్, కృష్ణ,కుమారస్వామి, లక్ష్మీనారాయణ, బలరాం, మధుసూదన్ రెడ్డి, దుర్గాలను పూర్వ విద్యార్థులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కుమారస్వామి, సురేష్, రంజిత్, రవీందర్, మమత, జిమెయిల్, హేమలత తదితరులు పాల్గొన్నారు.

విలీనం మహాసభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-నెల్లికుదురు

భారత విప్లవ పథంలో నూతన ఆవిష్కారం అయిన మూడు వామపక్ష విప్లవ సంస్థలైన పీసీసీ ఎంఎల్, సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా, సీపీఐ ఎంఎల్ ఇన్సియేటివ్ ఈ మూడు సంస్థలు కలిసి ఐక్యమై సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ పేరుతో విప్లవ పార్టీ అవతరించిన మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ సీనియర్ నాయకుడు బండపల్లి వెంకటేశ్వర్లు, డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న తెలిపారు. మండల కేంద్రంలో సంబంధిత కరపత్రాలను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మంలో ఏప్రిల్‌లో ప్రతినిధుల సభ జరగనుందని తెలిపారు. రాష్ట్రంలో మూడు విప్లవ సంస్థలు కలిసి సీపీఐ ఎంఎల్ మాస్ లైన్‌గా ఏర్పడటం శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లికుదురు సంయుక్త మండల కార్యదర్శి ఇరుగు అనిల్ కుమార్ తారమ్మ, బర్ల మల్లయ్య, రాజారాం తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ పేదలకు మెరుగైన వైద్యం అందించాలి

- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి

గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించి, ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ప్రైవేటు వైద్యులు కృషి చేయాలని కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి సూచించారు. ఆదివారం మండల కేంద్రంలో గల ఓం సాయి ఆసుపత్రిలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెరుగైన వైద్యం కోసం గ్రామీణ పేదలు పట్టణ ప్రాంతాలకు వెళ్లి లక్షలాదిగా ఖర్చు చేస్తున్నారని తెలిపారు. మెరుగైన వైద్యం అందించేందుకు మండల కేంద్రాల్లో ఆసుపత్రులను ఏర్పాటు చేయడం అభినందనీయమని, గ్రామీణ ప్రాంతాలకు వైద్యం విస్తరించాలని ఆకాంక్షించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఆర్థిక భారం వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఓం సాయి ఆస్పత్రి వైద్యాధికారులు డాక్టర్ అపర్ణ, డాక్టర్ కల్యాన్ మాచర్ల బిక్షపతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, కాంగ్రెస్ ఇండియన్ ఓవర్సీస్ తెలంగాణ చాప్టర్ సెక్రటరీ బొబ్బల రమణారెడ్డి, పాలకుర్తి సొసైటీ మాజీ చైర్మన్ అడ్డూరి రవీందర్ రావు, మాజీ ఎంపీపీలు యాకసోమయ్య, కారుపోతుల శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్‌లు పోగు శ్రీనివాస్, గంగు కృష్ణమూర్తి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు జలగం కుమార్, కాంగ్రెస్ పాలకుర్తి పట్టణాధ్యక్షుడు కమ్మగాని నాగయ్య, కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు గాదపాక భాస్కర్, గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ రాష్ట్ర కన్వీనర్ మొలుగూరి యాకయ్య, బీసీ సెల్ మండలాధ్యక్షుడు బైకాని ఐలేష్ తదితరులు పాల్గొన్నారు.

'అల్లాడి' వారిపై చీటింగ్ కేసు పెట్టాలి

- సీపీఎం ఆధ్వర్యంలో నిరసన దీక్ష
- జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్



నవతెలంగాణ-జనగామ

ప్లాట్లు కొనుగోలు చేసిన పేద ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్న అల్లాడి మోహన్ రావు, ఈశ్వర్‌రావులపై చీటింగ్ కేసు నమోదు చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం పేద ప్రజలు పట్టణ సమీపంలో కొనుగోలు చేసిన పాట్లలో నిరసన దీక్షను చేపట్టారు. ఈ దీక్షలకు సుంచు విజేందర్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా విజయేందర్ మాట్లాడుతూ ప్లాట్లు అమ్మి సదరు వ్యక్తులు అదే ప్లాట్లను మరొకరికి అమ్మడానికి ప్రయత్నించారన్నారు.జనగామపట్టణ సమీపంలోని సర్వే నెంబర్ 400, 401 భూమిలో సీపీఎం ఆధ్వర్యంలో ప్లాట్లు కొనుగోలు చేసిన పేద ప్రజలు జెండాలు పాతి భూమిని స్వాధీనపరచుకోవడం జరిగిందని తెలిపారు. ఇట్టి స్థలాలను సదరు వ్యక్తులు అమ్మేందుకు ప్రయత్నించారన్నారు. డబ్బులు తీసుకుని పేద ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్లాట్లు కొనుగోలు చేసిన పేదప్రజలు బిక్షపతి,మంగ సిద్ధి రాములు,నోముల శ్రీశైలం,గొరిగే మధు, ఎర్రం వెంకన్న, ఏగుర్ల మీనయ్య, మార్క సంతోష్, మరాటీ చంద్రయ్య, మంగ శంకర్, గొరిగే రాజు తదితరులు పాల్గొన్నారు.

దాతలు ఆదుకోవాలి



నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని పెద్దతండా కె గ్రామానికి చెందిన లావుడియా సురేష్ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడంతో తండావాసుల సహకారంతో అంత్యక్రియలు నిర్వహించామని, మృతుని కుటుంబాన్ని దాతలు అండగా నిలిచి ఆదుకోవాలని కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడు లావుడియా భాస్కర్ నాయక్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లావుడియా దేవా నాయక్ దాతలను కోరారు. ఈ సందర్భంగా ఆదివారం వారు మాట్లాడుతూ సెంటు భూమిలేని సురేష్ నిరుపేద జీవితాన్ని అనుభవిస్తున్నాడని తెలిపారు. తండాలో ఇల్లు కూడా లేదని తెలిపారు. గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక స్తోమత లేక శనివారం మృతి చెందాడని తెలిపారు. మృతుడికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారని, కుటుంబ పోషణ వారికి భారంగా మారిందన్నారు. నిరుపేద సురేష్ కుటుంబానికి దాతలు తోడ్పాటు అందించాలని కోరారు.



సేవాలాల్ స్ఫూర్తి అందరికీ ఆదర్శం : ఎంపీపీ

నవతెలంగాణ-పాలకుర్తి

గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ స్పూర్తి అందరికీ ఆదర్శంగా నిలిచిందని ఎంపీపీ నల్లగిరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని చీమల బావి తండాలో సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి విసునూరు ఎంపీటీసీ మాటూరి యాకయ్యతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఎంపీపీ నాగిరెడ్డి మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను అధికారికంగా టీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వహించి గిరిజనుల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్ మహారాజ్, మోతిలాల్, రాములమ్మ, గీత, కోటేశ్వర్, కర్ణ నాయక్ పాల్గొన్నారు.

వైన్ షాపులో నగదు చోరీ

నవతెలంగాణ-జనగామ

జనగామ పట్టణంలోని ఓ వైన్ షాపులో దొంగలు డబ్బులు ఎత్తుకెళ్లారు. పట్టణంలోని గంగా సింధు వైన్స్ షాపులో ఆదివారం తెల్లవారు జామున షాపు తాళాలు పగలగొట్టి వైన్ షాపులోకి దొంగలు చొరబడ్డారు. వైన్ షాపులోని గల్లాపెట్టేలో లక్ష 50 వేల రూపాయల నగదును ఎత్తుకెళ్లారు. సీసీ కెమెరాల ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

గ్రామ యూత్ కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-చిన్నగూడూరు

మండలంలోని ఉగ్గంపల్లి గ్రామంలో ఆదివారం మండలాధ్యక్షులు మారబోయిన వెంకటేశ్వర్లు, మండల యూత్ అధ్యక్షుడు దుండి వెంకన్న ఆధ్వర్యంలో గ్రామ యూత్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ యూత్ అధ్యక్షులుగా దాసరి యాకన్న, ఉపాధ్యక్షులు మురళి, ప్రధాన కార్యదర్శి శ్రవణ్, కార్యదర్శి శ్రీను, సభ్యులు మధు, అజయ్, మోహన్, గంగరాజు,మహేష్, ప్రసాద్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా యాగన్న మాట్లాడుతూ పార్టీ బలోపేతంకోసం కృషి చేస్తానని అన్నారు. నా ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే రామచంద్రనాయక్, డోర్నకల్ బ్లాక్ అధ్యక్షులు కమలాకర్, వైస్ ఎంపీపీ వీరన్న కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామాధ్యక్షుడు భద్రయ్య, గౌరవ అధ్యక్షులు వెంకన్న, ఇదిరమ్మ కమిటీ సభ్యులు రాజు, యాకన్న మేఘ్య నాయక్, జగన్, నాగ్య, శ్రీను, శ్రావణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



సంపద కాదు... సమాజసేవే లక్ష్యం : సమ్మయ్య గౌడ్



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండలంలోని అన్ని వర్గాల ప్రజలకు ఆపద అంటే నేనున్నానంటూ అండగా నిలుస్తున్న సమ్మిగౌడ్ ఫౌండేషన్ సేవలు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాయి. ఆదివారం మండలంలోని దన్నసరి గ్రామానికి చెందిన గడ్డం రవికి కొద్ది రోజుల క్రితం కాలు ఆపరేషన్ జరిగిన విషయం తెలిసి రూ.5000 ఆర్థిక సహాయాన్ని అందించి, నిమ్స్ హాస్పటల్‌లో మంచి మెరుగైన వైద్యం చేపిస్తానని హామీ ఇచ్చారు. సంపాదన ముఖ్యం కాదని, సమాజ సేవే తన లక్ష్యమని తెలియజేస్తూ, ప్రతి ఒక్కరూ తోటి వారి కష్ట సుఖాలలో సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దామరకొండ ప్రవీణ్, శీలం మునేష్, కొండ సురేష్, రేసు సురేష్, లింగాల ఐలయ్య, మిరియాల సురేష్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

యువకుని కుటుంబానికి యూత్ చేయూత



నవతెలంగాణ-గంగారం

గంగారం మండలంలోని పెద్దఎల్లపురం గ్రామంలో ఇటీవల మరణించిన తాళ్ళపెల్లికిరణ్ కుటుంబానికి పెద్దఎల్లపురం యూత్ ఆర్థిక చేయూత అందించారు. పెద్దఎల్లపురం గ్రామంలోని ఆదర్శ యూత్ కమిటీ సహకారంతో శ్రీ కోదండ రామాలయ సేవా కమిటీ సహకారంతో సుమారుగా 1,80,000 రూపాయలను కూతురు తాళ్ళపెల్లి సాయి తనుజ (8సం) పేరు మీద సుకన్య సంయోజన్ పథకంలో డిపాజిట్ చేసి వారి కుటుంబానికి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో సహకరించిన పెద్దఎల్లాపురం యువత గడుడుల అనిల్, గుండగాని రాజు, విరనేని దేవేందర్‌లను గ్రామ పెద్దలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని పెద్దలు, శ్రీ కోదండ రామాలయం కమిటీ సభ్యులు సైప సురేష్ ప్రతాపని శ్రీకాంత్ గుండగని జనార్దన్ బాదం రంజిత్, గ్రామ యువత పాల్గొన్నారు.



బడ్జెట్‌ను విమర్శించే అర్హత బీఆర్ఎస్‌కు లేదు

- బీఆర్ఎస్ బడ్జెట్లన్నీ డూప్లికేట్ బడ్జెట్లే - కాంగ్రెస్ నాయకులు శంతన్ రామరాజు

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రస్తుత రాష్ట్ర బడ్జెట్‌ను విమర్శించే అర్హత బీఆర్ఎస్ నేతలకు లేదని మానుకోట జిల్లా కాంగ్రెస్ నాయకులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు అన్నారు. ఆదివారం మానుకోట జిల్లా కేంద్రంలోని బీసీ కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ అధికారం కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న బీఆర్ఎస్ నేతలు రాష్ట్ర బడ్జెట్‌పై విషం చిమ్ముతున్నారని మండి పడ్డారు. బీఆర్ఎస్ తెలిసింది దోచుకోవడం, దాచుకోవడం మాత్రమే అని పదేళ్ళుగా రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా అంచున నిలిపారని ఆగ్రహం వెళ్లగక్కారు. మిగులు బడ్జెట్‌తో మొదలైన తెలంగాణ ప్రస్థానం అప్పులు కుంపటిగా మారిందన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రెండు లక్షల డెబ్బైఐదు వేల కోట్ల పారదర్శక బడ్జెట్ కాంగ్రెస్ ప్రవేశపెట్టిందన్నారు. గతంలో బీఆర్ఎస్ తెచ్చిన బడ్జెట్లన్నీ పక్కా డూప్లికేట్ బడ్జెట్లే అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ హామీ ఇచ్చినట్టిగానే ఆరు గ్యారంటీల అమలు కోసం సింహభాగం నిధులు కేటాయించిందని పేర్కొన్నారు. రైతులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల అభ్యున్నతికి చెప్పుకోదగ్గ స్థాయిలో నిధులు వెచ్చించి బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని చాటుకుందని కొనియాడారు. మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ నియోజకవర్గంలోని సబ్బండ వర్గాలకు న్యాయం జరిగేలా వారి ఎదుగుదలలో ప్రభుత్వం భాగస్వామ్యం అయ్యేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారన్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నేతలు నోరు అదుపులో పెట్టుకోవాలని, ప్రజా ప్రభుత్వంపై బురదజల్లే అడ్డమైన పనికిమాలిన పనులు మానుకోవాలన్నారు. ఇలాగే తప్పుడు మాటలు మాట్లాడుతాం అంటే కాంగ్రెస్ శ్రేణులు చూస్తూ ఊరుకోవని బీఆర్ఎస్ నేతలుకు తగిన మూల్యం చెల్లించుకునే పరిస్థితి వస్తుందన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామిశెట్టి ఉప్పలయ్య, యువ నాయకులు ఆల్వాల లాలయ్య షఫీ, వినోద్, విజయ్, సుమన్ పాల్గొన్నారు.



పదేళ్లు పట్టించుకోని బీఆర్ఎస్ ప్రభుత్వం

- కాంగ్రెస్ లంబాడ నాయకులు విజయ్

నవతెలంగాణ-మరిపెడ

సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతిని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ చొరవ, రాష్ట్ర వ్యాప్త కాంగ్రెస్ బంజార నాయకుల విజ్ఞప్తి మేరకు ఫిబ్రవరి సేవాలాల్ జయంతిని అధికారికంగా గుర్తించటం హర్షనీయమని మరిపెడ మండల నాయకుడు విజయ్ నాయక్ అన్నారు. ఆదివారం మరిపెడ మండల కేంద్రంలోని ఆర్అండ్ బి అతిథి గృహం ఎదుట మరిపెడ పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్‌ల చిత్ర పటాలకు బంజార నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ బంజార నాయకుడు విజయ్ నాయక్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఉన్న నాయకుల చుట్టూ బంజారులం ఎన్నో ఏళ్ల తరబడి వినతి పత్రాలు పట్టుకుని తిరిగినా తమ జాతి దైవమైన సేవాలాల్ మహరాజ్‌ను గుర్తించలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు దీరిన రెండు నెలల్లోనే ఐచ్ఛిక సెలవు దినంగా ప్రకటించి సేవాలల్ జయంతి నిర్వహించటం హర్షనీయమన్నారు. తమ జాతి బాగు కోసం అహర్నిషలు పాటు పడిని సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అందుకు చొరవ చూపిన మంత్రి కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్యే రాంచంద్రునాయక్‌లకు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. అదే విధంగా జయంతి రోజున బంజార భవన్‌లో సేవాలాల్ విగ్రహ ఏర్పాటు, ట్యాంక్ బండ్ పై విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తామనటం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల లంబాడ నాయకులు దస్రు నాయక్, అజ్మీర శ్రీను నాయక్, నెహ్రూ నాయక్, శీను నాయక్, విజయ్ నాయక్, నరేష్ నాయక్, మహేష్ నాయక్, సురేష్ నాయక్, పాపులాల్ నాయక్, రవీందర్ నాయక్, వీరన్న నాయక్, ప్రసాద్ నాయక్, వెంకన్న నాయక్, రమేష్ నాయక్, గణేష్ నాయక్, జితేందర్, జిల్లా మైనార్టీ నాయకుడు అప్సర్, బోర గంగయ్య, కాంగ్రెస్ వీరారం నాయకుడు బుర్ర నవీన్, తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగంపై పాలకుల నిర్లక్ష్యం తగదు

- టీపీటీఎఫ్ మండలాధ్యక్షుడు చిక్కాల సతీష్



నవతెలంగాణ-పెద్దవంగర

విద్యారంగంపై పాలకులు అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరి తగదని టీపీటీఎఫ్ మండలాధ్యక్షుడు చిక్కాల సతీష్, జిల్లా కార్యదర్శి సోమారపు ఐలయ్య అన్నారు. ఖమ్మంలో నిర్వహించిన టీపీటీఎఫ్ రాష్ట్ర ద్వితీయ విద్యా వైజ్ఞానిక మహాసభలకు ఆదివారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నూతన విద్యా విధానంలో ప్రైవేటీకరణ బలోపేతం అయ్యే విధంగా ఉందన్నారు. సిలబస్ హేతుబద్ధీకరణ పేరుతో విద్యలో అశాస్త్రీయ అంశాలను చూపిస్తున్నారని విమర్శించారు. తెలంగాణ వచ్చిన తర్వాత ఉపాధ్యాయులకు సంబంధించి ఏ సమస్య పరిష్కారం కాలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా విద్యారంగ హామీలన్నీ త్వరితగతిన అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ధరావత్ దేవేందర్ నాయక్, సురేందర్ కుమార్, చింతల సురేష్, శ్రీనివాస్, ఆంజనేయులు, యుగేందర్ పాల్గొన్నారు.

గురువు కుమార్తె వివాహానికి ఆర్థిక సహాయం

కేసముద్రం రూరల్ : మండలంలోని కలువల గ్రామంలోని నవజ్యోతి పబ్లిక్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎల్లగౌడ్- రేణుక దంపతుల కుమార్తె రమ్య వివాహానికి పూర్వ విద్యార్థులు రూ. 1,55,000 ఆర్థిక సహాయం అందించారు. చంద గోపి ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులందరికీ సమాచారం అందించి వివాహ కార్యక్రమానికి హాజరయ్యే విధంగా చూశారు. ఆర్థిక సహాయం అందించిన వారిలో పరిపాటి సురేందర్‌రెడ్డి, పెరటి జైపాల్‌రెడ్డి, గంట సోమిరెడ్డి, వేముల రాజేష్ గౌడ్, కూన ఓంకార్, ఆకుల మహేష్, ఎర్రం శెట్టి వెంకన్న, సామల దిలీప్, అనుమాండ్ల వినోద, యల్ల శీను, బొబ్బ పవన్, చింత నూరు వెంకన్న, చిలుకూరి రాజు, బేతు విజయ్, ఏదునూరి నవీన్, ఎర్రం శెట్టి మాధవి, గంధం సునీత, గంట మాధవి, చీకటి నవీన్, వేముల రాజు, బోగోజు వేణుగోపాల్, మార్గం విష్ణు, కందిపాటి శిరీష, మూరగుండ్ల వెన్నెల, గంటా మహేందర్ రెడ్డి, బోడకుంట్ల వేణు, గుండు సంధ్య చీకటి నిర్మల, కందుకూరి స్వరూప, కందుకూరి జితేందర్, పరిపాటి మనోహరి, ఆలకుంట్ల రమేష్, వేముల విష్ణు, సింగని రాజు, పోలేటి దినేష్, పిన్ని రాము, కొండ్రెడ్డి యాకుబ్ రెడ్డి, వల్లాల సునీల్ , చీకటి ప్రవీణ్, చీకటి అశోక్, గుండు రాజు, బొగ్గుల కిరణ్, కంకటి సులోచన, ఈసంపల్లి భార్గవి, కొమ్మాల మధు, గంట నవత, కందిపాటి నాగరాజు, ఇసంపల్లి ఉదయ్, ఆలకుంట్ల వీరస్వామి, మండ రాజు, భైరబోయిన మాధవి, పూజారి యాకయ్య ఉన్నారు.



ప్రభుత్వ విద్యారంగానికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలి

- ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి



నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రభుత్వం విద్యారంగానికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి కోరారు. ఆదివారం మహబూబాబాద్‌లో బాలికల జూనియర్ కళాశాలలో టిఎస్ యూటీఎఫ్ అధ్యక్షులు ఎ.మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ విస్తృత సమావేశానికి ముఖ్య అతిథిగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగం బలోపేతానికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. విద్య ప్రభుత్వ రంగంలో ఉంటేనే సామాజిక అసమానతలు తొలుగుతాయన్నారు. అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో విద్యారంగానికి కేటాయింపులు గతంలో కంటే పెరగడం సంతోషదాయకం, ఎన్నికల హామీలో చెప్పినట్లు 15శాతానికిపెంచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లు అత్యాధునిక సౌకర్యాలు, అంతర్జాతీయ ప్రమాణాలతో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ మండలానికొకటి కాకుండా జనాభా ప్రాతిపదికన అవసరమైన చోట అదనంగా ఏర్పాటు చేయాలని, ప్రస్తుతం ఉన్న ఉన్నత పాఠశాలలనే పబ్లిక్ స్కూల్స్‌గా మార్చాలన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చావా దుర్గాభవాని మాట్లాడుతూ ఎన్నికలలో హామీ ఇచ్చినట్లు కాంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దు చేయాలని, బకాయిగా ఉన్న మూడు డిఎలను ప్రకటించాలని, ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున ఈ-కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న బిల్లులను క్లియర్ చేయాలని, కాంట్రాక్ట్ ఉద్యోగులకు మినిమం పే స్కేల్ అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి ఎస్.మల్లారెడ్డి, సీనియర్ నాయకులు పూర్వ రాష్ట్ర కార్యదర్శి బండి నర్సింహారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కె యాకూబ్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు జి.నాగమల్లేశ్వర్, ఉపాధ్యక్షులు ఎస్.స్వప్న, కోశాధికారి కే.నాగమల్లయ్య, కార్యదర్శులు నామ వెంకటేశ్వర్లు, జి.భద్రునాయక్, ఎ.వెంకన్న, కే.బిక్షపతి, పి.మంజుల, డి.హుస్సేన్,ఎస్.జనార్ధనచారి, జి.వివేక్, మండలాల బాధ్యులు సంజీవ, శ్రీనివాస్, ప్రవీణ్, రాజశేఖర్, అజీజ్, ప్రభాకర్, గోవర్ధన్, వంశీ, రమణమ్మ, వెంకన్న, రహమాన్, శైలజ, భాస్కరరావు, కృష్ణాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు రమ్య, శైలజ, సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమ్మెను జయప్రదం చేయండి : సీఐటీయూ

- ఆశాలకు ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలి
- మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి





నవతెలంగాణ-మహబూబాబాద్

గత 18 సంవత్సరాలుగా ప్రజానికానికి అనేక రకాలుగా సేవలందిస్తున్న ఆశా వర్కర్లకు నేటికీ ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించకపోవటం దారుణమని, వెంటనే పిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలని ఈ నెల 16న జరిగే సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ కోరారు. ఆదివారం జగన్నాథం భవనంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా విస్తృత సమావేశం ఆసియా అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఆశా కార్యకర్తలకు గత రెండు నెలల పెండింగ్ పారితోషకాలు వెంటనే చెల్లించాలని, కనీస వేతనం రూ. 26000 చెల్లించాలని, ఏఎన్‌సీల టార్గెట్ పేరుతో ఆశాలపై వేధింపులు అరికట్టాలని, ప్రమాద భీమా, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, రిటైర్ అయిన ఆశా లకు పది వేల పెన్షన్ చెల్లించాలని, 45వ ఐఎల్‌సీ సిఫారుసుల ప్రకారం ఆశాలను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం, మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం స్కీం వర్కర్ల పట్ల అనుసరిస్తున్న విధానాలకు నిరసనగా, లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని తదితర 18 డిమాండ్ల సాధన కోసం ఈ నెల 16న జరుగుతున్న దేశ వ్యాప్త కార్మిక సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌లో ఆశా వర్కర్లు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. అనంతరం ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్‌గా వల్లకొండ ఉపేంద్రను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పోతుగంటి మల్లయ్య వివిధ పిహెచ్‌సీల ఆశా లీడర్లు అసియా, రమ, జ్యోతి, కవిత, స్వరూప, శకుంతల, కౌసల్య, శారద, లత, రమాదేవి, అరుణ, విజయ పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులు సమ్మెలో పాల్గొనాలి...

కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ పద్ధతుల్లో పనిచేస్తున్న మున్సిపల్ పారిశుధ్య సిబ్బందిని పర్మనెంట్ చేసి వారి వేతనాలు పెంచాలని దాని కోసం ఈనెల 16న జరిగే సమ్మెలో మున్సిపల్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు పిలుపు నిచ్చారు. ఆదివారం సీఐటీయూ కార్యాలయంలో కొమ్ము దేవేందర్ అధ్యక్షతన మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈసందర్భంగా రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 146 మున్సిపాలిటీల్లో 60 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారని, వీరు కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, ఎన్ఎంఆర్, ఫిక్స్‌పే తదితర పద్ధతుల్లో ఉద్యోగాలు చేస్తున్నారన్నారు. వీరి పనికి భద్రత లేదని, కనీస వేతనాలు అమలు కావడం లేదని తెలిపారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వారు కోరారు. మున్సిపల్ కార్మికులకు కూడా ఆరు గ్యారెంటీలని వెంటనే అమలు చేయాలని కోరారు. ఏపీలో మున్సిపల్ కార్మికులకు 21000 చెల్లిస్తున్నారని, తెలంగాణలో కూడా అమలు చేయాలని కోరారు. అలాగే ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రెండు దఫాలుగా పెంచిన 2000 రూపాయలు వెంటనే మహబూబాబాద్ మున్సిపాలిటీలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల సమస్యలతో పాటు కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా 16న జరిగే సమ్మె దేశవ్యాప్త బంద్‌ను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, నాయకులు కుమ్మరి కుంట నాగన్న, తోట శ్రీనివాస్, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ మున్సిపల్ నాయకులు కాగితం శ్రీనివాస్, పార్నంది కృష్ణ, ఎల్లయ్య, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కోసం పని చేసేవారికి గుర్తింపు

- ప్రభుత్వ చిత్తశుద్ధిని ప్రజలకు వివరించాలి
- నియోజకవర్గంలో భూ కబ్జాలకు పాల్పడితే చర్యలు
- నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి



నవతెలంగాణ-పెద్దవంగర

పార్టీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందని కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అధ్యక్షతన విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికలు ఏవైనా కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసే కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తామని భరోసా కల్పించారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. నియోజక వర్గంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందేలా చూడాలన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వంద శాతం ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తుందని చెప్పారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. నియోజకవర్గంలో భూ కబ్జాల పేరు వినపడొద్దని, భూ కబ్జాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించబోమన్నారు. నాయకులు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా వ్యవహరించాలని సూచించారు. పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజార్టీ లక్ష్యంగా నాయకులు సమన్వయంతో కలిసి పని చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మాజీ సభ్యులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, సీనియర్ నాయకులు జాటోత్ నెహ్రూ నాయక్, దుంపల కుమారస్వామి, మండల ఉపాధ్యక్షుడు రంగు మురళి, జిల్లా కార్యదర్శి ముత్యాల పూర్ణచందర్, మండల ప్రధాన కార్యదర్శి పోడిశెట్టి సైదులు గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బీసు హరికృష్ణ గౌడ్, చిలుక దేవేంద్ర సంజీవరావు, బెడద మంజుల, పట్టణ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్,బొబ్బల రమణారెడ్డి, బానోత్ వెంకన్న, సీతారాం నాయక్, సతీష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థుల అకాల మరణం బాధాకరం

- ఎంపీపీ అంజయ్య, జెడ్పీటీసీ శ్రీనివాస్

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని అమ్మాపురం గ్రామంలో (సంచార జాతులు) బుడిగ జంగాల కులానికి చెందిన ఇద్దరు విద్యార్థులు ఆదివారం సెలవు కావడంతో సరదా మత్తడి అలుగు కాలువలో ఈత కోసం వెళ్లి వాగులో పడి మృతి చెందడం బాధాకరమైన సంఘటన అని తూర్పాటి చిన్న అంజయ్య జెడ్పీటీసీ మంగళపెల్లి శ్రీనివాస్ అన్నారు. ఘటన స్థలానికి చేరుకొని విద్యార్థుల మృత దేహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూవిద్యార్థుల అకాల మరణం బాధాకరమన్నారు. చిన్న వయసులో విద్యార్థుల మృతి కలచివేసిందని కన్నీటి పర్యంతమయ్యారు. కటిక పేదరికంలో ఉన్న ఆ కుటుంబాలకు ఒక్కొక్కరికి పది లక్షల రూపాయలు ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు వీరారెడ్డి, సీనియర్ నాయకులు కిన్నెర తులసీరామ్ తుర్పాటి నాగరాజు, గూడేల్లి ఎల్లయ్య,కిన్నెర యాకయ్య, కళ్యాణం సైదులు, శ్రీను, కిన్నెర రమేష్, గ్రామస్తులు బంధువులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

సీపీఎం మండల కార్యదర్శి మహమ్మద్ యాకూబ్ కుమారుడు వివాహానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదివారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మండలంలోని తండాలో బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, సీపీఎం పార్టీ జిల్లా నాయకులు బొల్లం అశోక్, గజ్జి రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.



తిలక్ బాబును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-నెల్లికుదురు

రోడ్డు ప్రమాదంలో గాయపడిన నెల్లికుదురు మండల సీపీఎం కార్యదర్శి పెరుమాండ్ల తిలక్ బాబును మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ ఆదివారం పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిలక్ బాబు ప్రజల కష్టసుఖాలను పాలుపంచుకునే గొప్ప వ్యక్తి అని ఆయన ప్రజల సమస్యలు పరిష్కరించి మండల కేంద్రానికి వస్తున్న క్రమంలో రోడ్డు ప్రమాదంలో గాయాలైన తిలక్ బాబు తొందరగా కోలుకోవాలని సంబంధిత డాక్టర్లను కోరినట్లు చెప్పారు. అనంతరం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రెడ్యాల గ్రామానికి చెందిన సాత్విక్, 10వ వార్డు చెరువుకొమ్ము తండాకు చెందిన సుందర్ బావిలో పడి మృతి చెందగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో లునవత్ అశోక్, నర్సింగ్ వెంకన్న, మందుల రఘు, రాజు, రాము, రాంచంద్రు, మహేష్, బాలు నాయక్, హుస్సేన్ పాల్గొన్నారు.

కార్యకర్తలకు అందుబాటులో ఉంటా : మాజీ మంత్రి దయాకర్ రావు



నవతెలంగాణ-పెద్దవంగర

కార్యకర్తల కుటుంబాలకు అందుబాటులో ఉంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. వడ్డెకొత్తపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ముత్తినేని శ్రీనివాస్, చిట్యాల బీఆర్ఎస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పోతుగంటి ప్రవీణ్‌లను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటానని చెప్పారు. ఆయన వెంట పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఈదురు ఐలయ్య, సీనియర్ నాయకులు శ్రీరామ్ సుధీర్, ఉప సర్పంచ్ మొర్రిగాడుదుల శ్రీనివాస్ గౌడ్, మల్లయ్య, ఉషయ్య, సుభాష్, తొర్రూరు ఎంపీపీ తూర్పాటి అంజయ్య, జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ ఉన్నారు.

మున్సిపల్ కార్మికులకు దుప్పట్లు పంపిణీ

నవతెలంగాణ-మహబూబాబాద్

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైదానంలో ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో ఆదివారం మున్సిపల్ కార్మికులకు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బోనగిరి గంగాధర్, ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాలబిందెల మల్లయ్య, సభ్యులు పాల్గొన్నారు.



పలువురిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్



నవతెలంగాణ-మహబూబాబాద్

మండలంలోని రెడ్యాల గ్రామానికి చెందిన సాత్విక్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా 10వ వార్డు చెరువుకొమ్ము తండాకు చెందిన సుందర్ బావిలోపడి మృతి చెందగా ఆదివారం వారి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ పరామర్శించారు. నెల్లికుదురు మండలం నైనాల గ్రామానికి చెందిన పెరుమండ్ల తిలక్ గౌడ్ రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఆస్పత్రిలో పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లునవత్ అశోక్,నర్సింగ్ వెంకన్న, మందుల రఘు, రాజు, రాము, రాంచంద్రు, మహేష్, బాలు నాయక్, హుస్సేన్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన సమాజం.. సేవే సొసైటీ లక్ష్యం....

- ఏఈడబ్ల్యుఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు లింగమల్ల శంకర్



నవతెలంగాణ-మల్హర్‌రావు

మెరుగైన సమాజం కోసం ఆల్‌ఎంప్లాయీస్ వేల్ఫల సొసైటీ రిజిస్ట్రేషన్ 542 ఆధ్వర్యంలో తమవంతుగా సేవలందించడం, మహనీయుల జయంతి ఉత్సవాలు, వారి జీవిత చరిత్ర మహా గ్రంథాలను,పేద విద్యార్థులకు ఆర్థికంగా ప్రోత్సహించడమే సొసైటీ లక్ష్యమని ఏఈడబ్ల్యుఎస్ జాతీయ అధ్యక్షురాలు వేముల జ్యోతి, వ్యవస్థాపక అధ్యక్షుడు లింగమల్ల శంకర్ అన్నారు. అంబేద్కర్ సతీమణి మాత రమాబాయి అంబేద్కర్ 126వ జయంతి వారోత్సవాల్లో భాగంగా ఆదివారం మండలంలోని కొయ్యూర్ కమ్యూనిటీ హాల్‌లో రమాబాయి జయంతి వేడుకలను, మాజీ సర్పంచ్ లకు ఆత్మీయ సన్మాన కార్యక్రమాలను కాళేశ్వరం జోనల్ యూత్ అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్ అధ్యక్షతన, ఉపాధ్యక్షుడు బండి సుధాకర్ సమన్వయంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. జయంతి ఉత్సవాలను, మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్‌లుఐదేళ్లుగా చేసిన సేవలకు గాను సన్మానించామని, హాజరైన ప్రతి ఒక్కరికి మాత రమాబాయి జీవిత చరిత్ర గ్రంథాలను అందజేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతలపల్లి మల్హర్‌రావు, వళ్లెంకుంట ఎంపిటిసి ఏనుగు నాగరాని, కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ బండి రాజయ్య, ఓయు ప్రొఫెసర్ నతా నియల్,సొసైటీ కార్యదర్శి పీక కిరణ్, అధికారప్రతినిధి సునీల్ కుమార్, కాటారం మహిళ అధ్యక్షురాలు కొకదా రాజమ్మ, యూత్ కాటారం అధ్యక్షుడు కేశారపు నరేశ్, ఏఎస్‌యు భూపాలపల్లి జిల్లా ప్రధమ కార్యదర్శి లింగమల్ల రంజిత్,మోడల్ స్కూల్ ప్రిన్స్ పాల్ వెంకటేశ్వర్లు, ఉద్యమ కారుడు తిరుపతి రెడ్డి, మాజీ సర్పంచ్ లు,ప్రజలు పాల్గొన్నారు.

ముందస్తు మొక్కులతో కిక్కిరిసిన మేడారం

- ఇప్పటివరకు మొక్కుల చెల్లించుకున్న 30 లక్షలమంది సందర్శకులు
- జాతరకు ముందే తరలివస్తున్న జనం







నవతెలంగాణ-ములుగు/తాడ్వాయి

ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరు గాంచిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు సందర్శకులు ముందస్తు మొక్కులు చెల్లించేందుకు మొగ్గుచూపుతున్నారు. గత నెల రోజులుగా వారాంతపు సెలవు దినాలతో పాటు ప్రతి బుధ, గురువారాలు పెద్ద సంఖ్యలో ప్రజలు మేడారం సమ్మక్క సారలమ్మ దర్శనానికి తరలివస్తున్నారు. దీంతో సెలవు దినాల్లో సందర్శకుల రద్దీ లక్షల్లో ఉండడంతో దర్శనానికి గంటలకు కొద్ది సమయం క్యూ లైన్‌లో వేచి ఉండాల్సి వస్తోంది. ఇప్పటివరకు సుమారు 30 లక్షల మంది గత నెల రోజులుగా వనదేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నట్టు అంచనా వేస్తుండగా.. జాతర వరకు ఇంకో తొమ్మిది రోజుల సమయం ఉండగా మరో 30 లక్షల మంది మేడారం సమ్మక్క సారలమ్మను దర్శించుకుంటారని అంచనా. దీంతో అధికారులు అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు చేపడుతున్నారు. జాతర సమయంలో కోటి మందికి పైగా ప్రజలు వస్తారని, అందుకు తగ్గట్టుగానే రాష్ట్ర అధికార యంత్రాంగం ప్రణాళికలు సిద్ధం చేసి అమలు చేస్తున్నది. అయితే ఆదివారం మేడారం జాతరకు 6 కిలో మీటర్ల పరిధిలో సందర్శకులు సేద తీరడం రద్దీకి అద్దం పడుతోంది. ఏదిఏమైనా ముందస్తు మొక్కులతో మేడారం జంపన్న వాగు ప్రధాన రహదారులన్నీ రద్దీగా మారగా పరిసర గ్రామాలు సమీప అడవుల్లో ప్రజలు పెద్ద ఎత్తున వంట చేసుకుంటూ సేద తీరుతున్నారు.



గ్రామాల అభివృద్ధే ధ్యేయం : మంత్రి సీతక్క

నవతెలంగాణ-మంగపేట

దేశ సౌభాగ్యానికి పట్టుగొమ్మలైన పల్లెలు, గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ-శిశు సంక్షేమశాఖ మంత్రి దనసరి సీతక్క అన్నారు. ఆదివారం మండలంలోని అకినేపల్లి మల్లారం గ్రామానికి వచ్చిన సీతక్క కాంగ్రెస్ నాయకుడు లక్కీ వెంకన్న తండ్రి దశన దిన కర్మకు హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్థులు తమ గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించి అభివృద్ధి చేయాలని సీతక్కకు విజ్ఞప్తి చేశారు. అనంతరం సీతక్క మాట్లాడుతూ పాడి పంటలకు నిలయమైన గ్రామాలు అభివద్ధి చెందితేనే దేశం ప్రగతి బాటలో పయనిస్తుందని కావున ప్రతి గ్రామం అభివద్ధి చెందేలా చర్యలు తీసుకుంటామని తెలియపారు. ఈ కార్యక్రమంలో జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబ శివారెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల శాక అధ్యక్షుడు మైల జయరామ్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, సీనియర్ నాయకులు వల్లిపల్లి శివయ్య, అనిల్,రాజు,సతీష్, తొండపు సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నియోజకవర్గ అభివృద్దే ధ్యేయం : జీఎస్సార్

- పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం

నవతెలంగాణ-గణపురం

భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధే తన ధ్యేయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో రూ.1.70 లక్షలతో అభివద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎవరూ చేయలేని అభివద్ధి పనులు చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి గ్రామానికి సీసీ రోడ్లు నిర్మిస్తానని హామీ ఇచ్చారు. రూ.60లక్షలతో బసవరాజుపల్లి గ్రామంలో మెటల్ రోడ్డు, పరశురాంపల్లి గ్రామంలో రూ.10లక్షలతో సీసీ రోడ్డు, ధర్మారావుపేట గ్రామంలో రూ.10లక్షలతో సీసీ రోడ్డు, నగరంపల్లి గ్రామంలో రూ.30లక్షలతో సీసీ రోడ్డు అప్పయ్య పల్లి గ్రామంలో రూ.10 లక్షలతో సీసీ రోడ్డు, సీతారాంపురం గ్రామంలో రూ.20లక్షలతో సీసీ రోడ్డు, కొండాపూర్ గ్రామంలో రూ.30లక్షలతో సీసీ రోడ్డు వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో రూ.20లక్షలతో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కావాటి రజిత రవీందర్, వైస్ ఎంపీపీ అశోక్, సొసైటీ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్, కో-ఆప్షన్ సభ్యుడు చోటే మియా, మాజీ సర్పంచులు పొట్ల నగేష్, తాళ్లపల్లి మంజుల భాస్కరరావు, అలూరి కుమారస్వామి, మామిడి రవి, గండ్ర ఆగం రావు, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రేపాక రాజేందర్, నాయకులు కొత్త వెంకన్న, మార్నేని ఉపేందర్‌రావు, రామేశ్వరరావు, ముత్యాల రాజయ్య, కట్కూరి శ్రీనివాస్, మామిండ్ల మల్లికార్జున్, శ్రీనివాసరావు, బోనాల రాజమౌళి, కష్ణ, అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా
- పిపిటీ ప్రజెంటేషన్, మీడియా గ్యాలరీ, కాపర్ డ్యాం పరిశీలన



నవతెలంగాణ-మహాదేవపూర్

సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. ఆదివారం జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా , జిల్లా ఎస్పీ కిరణ్ ఖారేతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి మేడిగడ్డ పర్యటన దృష్ట్యా చేస్తున్న ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ.. ఫిబ్రవరి 13న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రుల బృందం మేడిగడ్డ బ్యారేజీ పరిశీలనకు వస్తుందని, వీరి పర్యటన సజావుగా జరిగేలా సంబంధించిన అధికారులు పూర్తి ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని ఆదేశించారు. ఎల్ అండ్‌టీ గెస్ట్ హౌస్ లో శ్రీనివాస్ ఇంటెలిజెన్స్ డీజీతో చర్చించిన కలెక్టర్ సీఎం పర్యటన నేపథ్యంలో తీసుకుంటున్న భద్రతా ఏర్పాట్లు గురించి తెలుసుకున్నారు. అనంతరం సభా ప్రాంగణంలో పిపిటి ప్రజెంటేషన్,మీడియా గ్యాలరీ, మేడిగడ్డ కాపర్ డ్యాంను పరిశీలించారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ కె వెంకటేశ్వర్లు ఇరిగేషన్ అధికారులు మండల ప్రత్యేక అధికారులు ఎల్ అండ్‌టి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



గ్యాస్ సిలిండర్ పథకాన్ని వినియోగించుకోవాలి : ఎంపీడీవో

నవతెలంగాణ-గోవిందరావుపేట

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 500 రూపాయల గ్యాస్ సిలిండర్ పథకాన్ని అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని చల్వాయి గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్యాస్ లబ్ధిదారులతో ఎంపీడీవో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలలో ఒకటైన రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకం అమలులో భాగంగా చల్వాయి గ్రామ ప్రజలు 2080 మంది దరఖాస్తు చేసుకోగా 488 మంది తప్పుగా నమోదు చేసినట్టు తెలిపారు. వారు తిరిగి పూర్తి వివరాలతో నమోదు చేసుకోవాలని అన్నారు. గ్రామ పంచాయతీ సిబ్బంది యుద్ధ ప్రాతిపదనగా ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భారతి, కాంగ్రెస్ నాయకులు జెట్టి సోమయ్య, కేంద హరి ప్రసాద్, చిక్కుల వెంకటేష్, గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

దోచుకొని.... దాసుకున్నారు..

- సీఎం రేవంత్ రెడ్డి విసిరిన సవాల్లను ప్రతిపక్షాలు స్వీకరించాలి
- కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణకు సిద్ధమా..?
- అవినీతిని బయట పెడతాం...
- ఈనెల 13న సీఎం రేవంత్ రెడ్డి క మేడిగడ్డ ప్రాజెక్టు సందర్శన

విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర



నవతెలంగాణ-భూపాలపల్లి

గత పాలకులు దోచుకొని దాచుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విసిరిన సవాళ్లు ప్రతిపక్షాలు స్వీకరించాలని, కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణకు సిద్దంగా ఉండాలని భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రాజెక్టు అని గొప్పలు చెప్పిన నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష కోట్లు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశాడని ఆరోపించారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రులు ఆస్తులు కూడబెట్టుకున్నారే తప్ప తలాపున గోదావరి ని పెట్టుకొని ఇక్కడ ఎకరానికి చుక్క నీరు ఇచ్చిన దాఖలు లేవన్నారు. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముందుగా కాలేశ్వరం ప్రాజెక్టు అవినీతిని వెలికి తీసేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో విచారణ చేపట్టడం జరిగిందన్నారు. దీనిపై పూర్తి విచారణ జరుగుతుందని ఈనెల 12న అసెంబ్లీలోనే ముఖ్యమంత్రి కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనకు రావాలని ప్రతిపక్షాలను సైతం కోరవడం జరిగిందన్నారు. ఏదేమైనా రాష్ట్ర ప్రజలకు నిజం తెలిపేందుకు ఈనెల 13న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రుల ఎమ్మెల్యేల పర్యటన ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో డీసీసీ అధ్యక్షులు ఐతే ప్రకాశ్ రెడ్డి, పీసీసీ సభ్యులు చల్లూరి మధు, కాంగ్రెస్ నాయకులు అప్పం కిషన్,క్యాథరాజ్ సాంబమూర్తి, రామినేని రవీందర్, మహేందర్, కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్ ముంజాల రవీందర్ గౌడ్ శిరుప అనిల్, కురిమిల్ల రజిత శ్రీనివాస్, పిల్లలమర్రి శారద నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కొడిశలకుంట గ్రామ అధ్యక్షుడిగా బానోత్ మోహన్



నవతెలంగాణ-ములుగు

ములుగు మండల కొడిశలకుంట గ్రామం నందు మండల అధ్యక్షులు ఎండి చాంద్ పాషా అధ్యక్షతన, జిల్లా నాయకులు వంచ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఎంపిక కోసం గ్రామస్తులతో సమా వేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా కిసాన్ సెల్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ కో - ఆర్డినేటర్ గొల్లపల్లి రాజేందర్ గౌడ్ హాజరై గ్రామస్తుల సమక్షంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల నిర్ణయంతో కొడిశలకుంట గ్రామ అధ్యక్షుడిగా బానోత్ మోహన్‌ని ఎంపిక చేస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బానోత్ సురేష్, బాలాజీ, రాజు, జోధ్యా, సుమన్, నరసింహ, విజేందర్, సంతోష్, మద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, యాకూబ్, తిరుపతిరెడ్డి, యాకూబ్ రెడ్డి, ప్రతాప్, రవి తదితర నాయకులు పాల్గొన్నారు.



ఆత్మ రక్షణకు మార్షల్ ఆర్ట్స్...

- జిల్లా యువజన క్రీడల అధికారి రఘు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఆత్మ రక్షణకు మార్షల్ ఆర్ట్స్ ఎంతో ఉపయోగపడతాయని, ప్రతి ఒక్కరు మార్షల్ ఆర్ట్స్‌లో ప్రావీణ్యం పొంది ఉండాలని జిల్లా యువజన, క్రీడల అధికారి రఘు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా స్థాయి తైక్వాండో పోటీలను తైక్వాండో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కోల్లోజు దిలీప్ ఆధ్వర్యంలో నిర్వహించగా రఘు హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. చదువుతోపాటు క్రీడల్లో రాణించినప్పుడు మానసికంగా, శారీరకంగా దఢంగా తయారవుతారని తెలిపారు. ప్రస్తుత కాలంలో ఆడపిల్లలకు ఆత్మ రక్షణ కోసం మార్షల్ ఆర్ట్స్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రోత్సహించి చదువుతోపాటు క్రీడల్లో రాణించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తైక్వాండో అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, ఉపాధ్యక్షులు పొలవెని మహేందర్, వెంకటేష్, దేవేందర్, మోహన్, చందు, రాజ్ కుమార్, రాజశేఖర్‌తోపాటు పలు పాఠశాలల విద్యార్థులు, పీఈటీలతోపాటు జిల్లాలోని ఆయా పాఠశాలకు చెందిన సుమారు వంద మంది విద్యార్థులు పాల్గొని ప్రతిభను చాటారు.

రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి అన్యాయం : ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యారంగానికి తీవ్ర అన్యాయం చేసిందని, గత ప్రభుత్వ అనవాయితీనే కొనసాగిస్తూ, ఫీజు రీయింబర్స్ మెంట్స్, మెస్ చార్జీలపై స్పష్టత ఇవ్వలేదని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర సన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటాన్ బడ్జెట్‌లో విద్యారంగానికి కేవలం 7.8శాతం మాత్రమే కేటాయించిం దన్నారు. అంటే విద్యారంగానికి రూ.21,389కోట్లు కేటాయించిందని, గత బడ్జెట్‌తో పోల్చినప్పుడు కేవలం రూ.2,296కోట్లు విద్యారంగానికి పెరిగినట్లు ఉన్నా మొత్తం బడ్జెట్ పోల్చినప్పుడు పెరిగింది చాలా తక్కువే అన్నారు. గత విద్యారంగ బడ్జెట్‌తో పోల్చినప్పుడు కేవలం 1.31శాతం మాత్రమే పెంచారని, ఈ నిధులతో ప్రస్తుతం ప్రభుత్వ విద్య అభివృద్ధి కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేని ఫెస్టోలో పెట్టినట్లు ప్రతి మండలంలో తెలంగాణ మోడల్ ఇంటర్నేషనల్ పాఠశా లలు ఏర్పాటు చేస్తామని చెప్పి కేటాయించింది రూ.500 కోట్లు మాత్రమే అని అన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో యూనివర్సిటీలు దెబ్బతిన్నాయని, కాంగ్రెస్ అధికారంలోకొచ్చిన తర్వాత మెస్, భవనాలు, ఖాళీల భర్తీ, మౌళిక సదుపాయాలు కల్పిస్తామని, ప్రతి యూనివర్సిటీకి అభివద్ధికి నిధులు ఇస్తా మని కేటాయించలేదని ఆరోపించారు. పాఠశాల విద్యారంగంలో ఖాళీలు భర్తీ, మధ్యాహ్న భోజనం నిధులు, ఏకోపాధ్యాయ పాఠశాలలు, నూతన భవనాలు, లైబ్రరీ, మూత్రశాలలు, మౌళిక సదుపాయాలు కోసం ఈ నిధులు ఎలా సరిపోతాయని ప్రశ్నించారు. నిధులను పెంచి ప్రభుత్వ విద్యారంగాని అభివద్ధి చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే విద్యార్థులను కలుపుకుని రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనల కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ కమిటీ సభ్యులు సుధీర్, వంశీ పాల్గొన్నారు.

30 శాతం నిధులు కేటాయించాలి



నవతెలంగాణ-ములుగు

రాష్ట్రంలో శనివారం రోజున అసెంబ్లీ సమావేశాల్లో విద్యారంగానికి ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎల్ రవి మాట్లాడుతూ గతంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం కూడా అతి తక్కువ నిధులు కేటాయించి విద్యారంగాన్ని భ్రష్టు పట్టించిందని అన్నారు. ఇప్పుడు రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటై. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కేసీఆర్ ప్రభుత్వం మాదిరిగానే తక్కువ నిధులు కేటాయించి విద్యారంగాన్ని పట్టించుకోవడంలేదని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయిస్తేనే రాష్ట్రంలో విద్యార్థుల సమస్యలు పరిష్కారం అవుతాయి అన్నారు. ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలన్నారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఎస్ఫ్ఐ నాయ కులు రవితేజ,శివ కుమార్, సిద్దార్థ,సూర్య రమేష్ తదతరులు పాల్గొన్నారు.

నూతన సిఐకి సన్మానం



నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ పోలిస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన సిఐ రాజేష్ రావన్‌ను ఆదివారం ఎస్సై భవాని సేన పుష్ప గుచ్ఛం అందజేసి సాదరంగా ఆహ్వానించి సన్మానించారు. ఆయనవెంట తదిరులు ఉన్నారు.

మిర్చి చోరీ... పోలిస్ స్టేషన్‌లో రైతుల ఫిర్యాదు

నవతెలంగాణ-చిట్యాల

కళ్ళంలో ఆరబోసిన మిర్చి దుండగులు ఎత్తుకెళ్లారని స్థానిక పోలిస్ స్టేషన్‌లో రైతులు ఫిర్యాదు చేసిన ఘటనం ఆదివారం చోటుచేసుకుంది. బాధిత రైతులు బూర్గుల రాయకుమురు, బోయిని సమ్మయ్య తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కైలాపూర్ గ్రామ శివారులో 6 క్వింటాళ్ల ఎండిన మిర్చి చోరీకి గురైనట్లు తెలిపారు. మిర్చి పంటను తమ పంట చేను వద్ద ఆర పోసుకున్నట్లు తెలిపారు. రోజు తమ పంట చేను వద్ద తాలూకాయలు ఏరుతూ ఎండిన మిర్చిని కుప్ప పోసుకున్నామని, దీనిని ఆసర చేసుకొని దుండగులు బూర్గుల రాయకుమురు బోయిని సమ్మయ్యకు చెందిన మిర్చి చోరీ చేశారని స్థానిక పోలిస్టేషన్‌లో ఫిర్యాదు చేశామని తెలిపారు.

సీపీఐ పోరాట ఫలితమే కారల్ మార్క్స్ కాలనీ..

- జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్



నవతెలంగాణ-భూపాలపల్లి

నాడు సిపిఐ కమ్యూనిస్టుల పోరాట ఫలితమే నేడు కారల్ మార్క్స్ కాలనీ ఏర్పడిందని సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ అన్నారు. ఆదివారం భూపాలపల్లి పట్టణంలోని కారల్ మార్క్స్ కాలనీ 24, 25 వార్డు కమిటీల సిపిఐ శాఖ సమావేశానికి క్యాతరాజు సతీష్ అధ్యక్షత వహించగా రాజ్‌కుమార్ హాజరై మాట్లాడారు. కారల్ మార్క్స్ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు సీపీఐ ప్రత్యేక పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. గతంలో కారల్‌మార్క్స్ కాలనీ ఏర్పాటులో సీపీఐ కీలక పాత్ర పోషించిందని అన్నారు. కారల్ మార్క్స్ కాలనీ అంటేనే కమ్యూనిస్టుల కంచుకోటగా ఉండేదని అన్నారు. డ్రైనేజీ, మంచినీటి సమస్యలపై గత పోరాటాల ఫలితం వల్లే కాలనీ అభివృద్ధి జరిగిందన్నారు. ప్రభుత్వం ఆరు గ్యారంటీల పథకం అమలు చేసే కంటే ముందే పేదలకు తెల్ల రేషన్ కార్డులు అందజేయాలని కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల సమస్యలను పట్టించుకోలేదని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు కోసం ఒత్తిడి తెస్తామని అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. కారల్ మార్క్స్ కాలనీవాసులకు ప్రభుత్వం, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు స్పందించి ఇండ్ల పట్టాలు అందజేయాలని డిమాండ్ చేశారు. అనంతరం రెండు వార్డుల సీపీఐ శాఖ కమిటీలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి సోత్కుప్రవీణ్ కుమార్,జిల్లా కార్యవర్గ సభ్యులు మోటపలుకుల రమేష్,జిల్లా సమితి సభ్యులు కొరిమి సుగుణ, గంగసరపు శ్రీనివాస్ ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వేముల శ్రీకాంత్, తాల్ల పోషం,వైద్య వెంకటేశ్వర్లు, సింహాద్రి, రవీందర్వనిత సంధ్య, రజిత సమత తదితరులు పాల్గొన్నారు.



ప్రశాంతంగా గురుకులాల ప్రవేశ పరీక్ష

నవతెలంగాణ-చిట్యాల

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల లో ఐదో తరగతి ప్రవేశానికి నిర్వహిం చిన ప్రవేశ పరీక్ష ఆదివారం జిల్లాలో ప్రశాంతంగా జరిగినట్లు డీసీఓ గోల్కొండ బిక్షపతి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ బీసీ జనరల్ గురుకుల విద్యాలయం ఐదో తరగతి ప్రవేశాలకు కామన్ ఎంట్రన్స్ టెస్ట్ కోసం జిల్లా వ్యాప్తంగా 2294 మంది విద్యార్థులు దరఖాస్తులు చేసు కున్నారని డిసిఓ తెలిపారు. జిల్లాలో చిట్యాల మండల కేంద్రంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, మోడల్ స్కూల్, మహాత్మ జ్యోతిరావు పూలే మొగుళ్లపల్లి, ట్రైబల్ వెల్ఫేర్ బాలుర గురు కుల కాటారం, ట్రైబల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాల కాటారం, మోడల్ స్కూల్ ఘన్ పుర్, గంగారం మోడల్ స్కూల్లో పరీక్ష కేంద్రాలలో ఆదివారం నిర్వ హించిన ప్రవేశ పరీక్షకు 2071 మంది విద్యార్థులు హాజరైనట్లు 223 మంది విద్యార్థులు హాజరు కాలేదని జిల్లా సమన్వ య అధికారి గోల్కొండ బిక్షపతి చెప్పారు.

మొగుళ్ళపల్లి : మండలకేంద్రంలోని మహాత్మాజ్యోతి బా పూలే గురుకుల పాఠశాలలో నిర్వహించిన 5వ తరగతి గురుకుల ప్రవేశ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. ప్రవేశ పరీక్ష కోసం 240 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 221మంది విద్యార్థులు హాజరయ్యారని చీఫ్ సూపరింటెండెంట్, ప్రిన్సిపాల్ అలబోజు వెంకటేశ్వర్లు తెలిపారు. పరీక్ష కేంద్రాన్ని స్థానిక ఎస్సై మాధవ్ గౌడ్ తన సిబ్బందితో కలసి పర్యవేక్షించారు.

గణపురం : స్థానిక మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 5వ తరగతి ప్రవేశాలకు నిర్వహించిన గురుకుల ఎంట్రెన్స్ ఎగ్జామ్ ఆదివారం ప్రశాంతంగా ముగిసినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సుమన్ ఒక ప్రకటనలో తెలిపారు. విటిజి సెట్-2024కు 360మంది విద్యార్థులకు గాను 323 మంది హాజరైనట్లు తెలిపారు. డిపార్ట్మెంటల్ ఆఫీసర్ అరుణ జ్యోతి, సిట్టింగ్స్ స్క్వాడ్ శీలా రమణి ఆధ్వర్యంలో పరీక్ష ప్రశాంతంగా నిర్వహించినట్లు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
సోమవారం | ఫిబ్రవరి 02, 2024 | www.navatelangana.com

బాధిత కుటుంబానికి యూత్ కాంగ్రెస్ పరామర్శ

నవతెలంగాణ - ములుగు



ములుగు పట్టణ కేంద్రానికి చెందిన పేపర్ మహబూబ్ మృతిచెందాడు. ఆదివారం బాధిత కుటుంబ సభ్యులు రాష్ట్ర పంచాయతీ రాజ్ మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ నాయకులు పరామర్శిం చారు. ఈ కార్యక్రమంలో ములుగు ఎంపీటీసీ మావురాపు తిరుపతి రెడ్డి, జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి జయకర్ యూత్ కాంగ్రెస్ నేతలు పాడుగుల రామకృష్ణ పాల్గొన్నారు.



పురేడుగుట్టు సమ్మక్క సారలమ్మ జాతర
పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-చిట్యాల

పురెడు గుట్ట సమ్మక్క సారక్క జాతర పోస్టర్‌ను ఆవిష్కరించిన భూపాల పల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు ఆదివారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు గూట్ల తిరుపతి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతర పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మండ ˘లంలోని వెంచరామి గ్రామ శివారులో జరిగే జాతరకు సందర్శకులు అధిక సంఖ్యలో పాల్గొంటారని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు సమన్వయంతో జాత రను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు నాయిని స్వామి, లింగరావు, సదయ్య, రాజు, సాంబశివుడు, రాములు, రాజ్ మహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.

జాతర(ఉత్సవ కమిటీ)

మల్లారపు మురళి, గుర్రం రజిత, మేకల తిరుపతి, పోలం స్వామి, కొత్తపల్లి జగ్గయ్య, మేకల శ్రావణ్ నియమించినట్లు తెలిపారు.

ఆజంనగర్ ఎఫ్ఆర్ఓ సస్పెన్షన్ !

నవతెలంగాణ-మహాముత్తారం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆజంనగర్ ఈస్ట్ ఎఫ్ఆర్ఓ ముక్తా రెహ్మత్‌ను పిసిసిఎఫ్ హైదరాబాద్ సస్పెన్షన్ వేటు వేశారు. ముక్తా రెహ్మత్ బదిలీపై అజాంనగర్ కువచ్చి ఆరు నెలలు అవుతుండగా ఆయన మాత్రం విధుల్లో రెండు నెలలు ఉన్నారు. విధుల్లో ఉండకపోవడం ఫిబ్రవరి-1 నుండి లీవ్ పెట్టకుండానే ఇంటికి వెళ్లిపోవడంతో సస్పెన్షన్ వేటు వేశారని సమా చారం. ఆయన ఉన్నన్ని రోజులు తోటి అధికారులను ఇబ్బందులకు గురి చేసే వారు. ఒక బేస్ క్యాంపు నిరుద్యోగి వద్ద జాయినింగ్ కోసం రూ.30 వేలు తీసు కోవడం, ఆయన చేసిన తప్పులకు ఇతర అధికారులపై నెట్టి సస్మెండ్ చేయిం చడం, పోడు రైతుల వద్ద వాటాలు తీసుకోవడం ఇతని హాబీగా మారింది. సస్పెన్స్ వేటు వేయడంతో రైతులు, తోటి అధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



ఘనంగా వాసవిమాత పూజలు

నవతెలంగాణ-మహాదేవపూర్

ఆర్యవైశ్యుల ఆరాధ్యదైవం వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం మహాదేవపూర్‌లో ఘనంగా పూజలు నిర్వహించారు. అమ్మవారికి పూజారి అర్చన అభిషేకాలు చేశారు. ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గుడాల అరుణ, యువజన సంఘం అధ్యక్షుడు చిటికెసి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి, కార్యదర్శి మనోజ్, కోశాధికారి జగదీశ్వర్, సహాయ కార్యదర్శి మహేష్‌తో పాటు పలువురు ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

మంత్రి సీతక్కకు గట్టమ్మ ఎదురు పిల్ల పండగ ఆహ్వానం

- **ఆదివాసీ నాయక పోడు జిల్లా అధ్యక్షులు గట్టమ్మ ప్రధాన పూజారి కొత్త సురేందర్**

నవతెలంగాణ - ములుగు



ఆదివాసీ నాయకపోడ్ గట్టమ్మ ప్రధాన పూజారుల ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ స్త్రీ-శిశు సంక్షేమ మంత్రి ధనసరి అనసూయ సీతక్కకి గట్టమ్మ ఎదురు పిల్ల పండగ ఆహ్వాన పత్రిక అందించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆదివాసీ నాయకుడు జిల్లా అధ్యక్షులు గట్టమ్మ ప్రధాన పూజారి కొత్త సురేందర్ మాట్లాడుతూ 14న బుధవారం ఉదయం 10:30గంటల కు గట్టమ్మ పూజారుల బోనాలతో గట్టమ్మ ఎదురు పిల్ల పండగ ప్రారంభ మవుతుందని అన్నారు. ములుగు జిల్లా వ్యాప్తంగా ఉన్న లక్ష్మీ దేవర్లతో డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ నుండి భారీ ర్యాలీగా మొదటి మొక్కులు గట్టమ్మ వరకు నాయకపోడ్ కులస్తులందరూ అంగరంగ వైభవంగా నాయకపుడ్ కళా నృత్యాలతో ర్యాలీ నిర్వహిస్తారని అన్నారు. గట్టమ్మ వద్దకు చేరుకున్న తర్వాత బోనం సమర్పించిన అనంతరం హరిత హెూటల్ పక్కన గట్టమ్మ దేవాలయం వద్ద ఆదివాసుల నాయక పోడ్ సమ్మేళన సభను నిర్వహించడం జరుగు తుందని అన్నారు. ఈ కార్యక్రమానికి మంత్రి సీతక్క రావాలని, ఏటూర్‌నాగారం ఐటిడిఎ పీవో అంకిత్, జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్‌కి ఆహ్వాన పత్రిక అందించి ఆహ్వా నించినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో గట్టమ్మ ప్రధాన పూజారులు కొత్త లక్ష్మయ్య, ఆకుల మొగిలి, అరిగెల సమ్మయ్య, ఆకుల రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీలకు ఎంపీ టికెట్ వద్దా ?

- **సామాజిక మహిళా న్యాయ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టెం సుభద్ర**

నవతెలంగాణ - ములుగు

ఆదివాసీల నాయకత్వం కావాలి కాని ఆదివాసీలకు ఎంపీ టికెట్ వద్దా అని సామాజిక మహిళా న్యాయ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టెం సుభద్ర ప్రశ్నించారు. ఆదివారం ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రం లో ఆదివాసీ కార్యకర్తల సమావేశంలో సుభద్ర మాట్లాడారు. రాష్ట్రంలో మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల ముందు ఆదివాసీ రాష్ట్ర అధ్యక్షులు అరుణ్ కుమార్‌ను రేవంత్ రెడ్డి వద్దకు తీసుకెళ్ళి గోదావరి పరివాహ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ నాయకులను గెలిపించండని, ఆదివాసీలకు రాజకీయ భవిషత్తు కల్పిస్తామని, మహ బాద్ పార్లమెంట్ టికెట్ ఇప్పిస్తా అని రేవంత్ రెడ్డి తో హామీ ఇప్పించినట్టు గుర్తు చేశారు. పార్లమెంట్ ఎన్నికలు రాగానే ఆదివాసీలకు మహబాద్ పార్లమెంట్ టికెట్ రాకుండా రేవంత్ రెడ్డి వద్దకు తీసుక పోకుండా ముఖం చాటేశారని వాపోయారు. అధిష్టానం వద్ద మాత్రం ఆదివాసీల నాయకురాలినంటే నేనే అని చెప్పు కుంటున్నారని, ఆమె కుమారునికి మహబాద్ పార్లమెంట్ ఇంచార్జి భాధ్యతలు ఇప్పిస్తే ఆదివాసీలు బాగుపడినట్లేనా అన్నారు. ఆమె గెలుపుకోసం గోదావరి పరివాహపరివాహ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పని చేసిన ఆదివాసీలకు మహ బాద్ పార్లమెంట్ టికెట్ ఇప్పిం చడంలో ఎందుకు ముఖం చాటేస్తున్నారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం మహబాద్ పార్లమెంట్ టికెట్ ఆదివాసీలకు ఇప్పించాలని సుభద్ర కోరారు.

మూగజీవాలకు వైద్య పరీక్షలు

నవతెలంగాణ-మహదేవపూర్



మహాదేవపూర్ మండలంలోని రాపల్లికోట గ్రామంలో వింత రోగాలతో పశువులు ఇబ్బంది పడుతున్నాయి. విషయం తెలుసుకున్న పశువైద్యాధికారి డాక్టర్ మల్లేష్ ఆదివారం రాపల్లి కోటను సందర్శించి పశువులకు వైద్యపరీక్షలు చేశారు. ఈ సందర్భంగా పశువుల యజమానులు మాట్లాడుతూ.. నవతెలంగాణలో ప్రచురితమైన వార్తకు స్పందించి వైద్య పరీక్షలు చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు.

మంత్రి దుద్దిళ్ల పర్యటనను విజయవంతం చేయాలి : కాంగ్రెస్

నవతెలంగాణ-మహదేవపూర్



కాళేశ్వరం మేడిగడ్డ ఎత్తిపోతల పథకంలో జరిగిన అవినీతిని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు చూపెట్టడానికి రేపు రాష్ట్ర ఐటీ పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మేడిగడ్డ సందర్శన కార్యక్రమం ఉందని, విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండీ అక్బర్‌ఖాన్ ప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డితో పాటు రాష్ట్ర మంత్రివర్గం, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ యంత్రాంగం హాజరవు తున్నారని, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయ కులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతి నిధులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ముందస్తు చర్యలు తీసుకోవాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి

నవతెలంగాణ - ములుగు

జాతీయ రహదారి కల్వర్టు పూర్తి కాకపో వడమే, ఇసుక లారీలు కూడ ఒక కారణంతో ట్రాఫిక్ జామ్ అయిందని, ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా ముందు జాగ్రత్త తీసుకోవాలని సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్ రెడ్డి ప్రకటనలో కోరారు. ములుగు మండలం జాకారం నుండి పందికుంట వరకూ రెండు గంటలపాటు ట్రాఫిక్ జామై ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని పేర్కొన్నారు. జాతీయ రహదారి కల్వర్టులు పూర్తి చేయకపోవడం ఇందుకు ఓ కారణమన్నారు. వెంటనే కల్వర్టు పూర్తి చేయాలని కోరారు. ఆదివారం, బుధవారం గురువారం సందర్శకులు అధిక సంఖ్యలో వస్తున్నందున పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. 20 రోజులపాటు ఇసుక లారీ లు నిలుపుదల చేయాలని కోరారు.

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా చింతలపూడి భాస్కర్‌రెడ్డి

నవతెలంగాణ - ములుగు

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా చింతలపూడి భాస్కర్ రెడ్డి ని నియమిస్తున్నట్లు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆదివారం ఉత్తర్వులు విడుదల చేశారు. భాస్కర్ రెడ్డి చిన్ననాటి నుండి అర్ఎస్ఎస్ లో స్వయంసేవక్ గా, విద్యార్థి దశలో ఏబీవీపీ లో అనేక బాధ్యతలు నిర్వహించారు. ఆ తర్వాత బీజేవైఎం ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులుగా, చార్మినార్ అసెంబ్లీ కన్వీనర్ గా బాధ్యత నిర్వహించారు. బీజేపీలో మండల అధ్యక్షునిగా నియోజకవర్గ కన్వీనర్‌గా జిల్లా అధికార ప్రతినిధిగా నూతనంగా ఏర్పాటు అయినా ములుగు జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం మహుబూబాద్ అసెంబ్లీ ఇన్చార్జిగా, ఈ నెల 20 నుంచి జరగబోయే బస్సు యాత్రలకు వరంగల్ మహబూబాద్ ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గాలకు సహ ప్రముఖ గా నియమితుల య్యారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పచెప్పినందుకు కిషన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.